

# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక వార్త



## రాహుకేతుదోష పూజలో రష్యావాసులు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న రష్యావాసులు

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం ఉదయం నుంచి ఆలయంలో భక్తుల తాకిడి అధికంగా సాగింది. రష్యా దేశస్థులు 15 మంది వచ్చారు. వారు భక్తి శ్రద్దలతో రాహుకేతు పూజలు జరిపించుకొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ నిర్మాణం నిర్వహణను చూసి ఆశ్చర్యచకితులయ్యారు.

### టిటిడి ఉద్యోగుల

# ఇళ్లస్థలాల అభివృద్ధికి రూ.8.16కోట్లు

**పద్మావతిఅమ్మవారి ఆలయంలో లైటింగ్‌కు రూ.3.89కోట్లు**

**గాలిగోపురం,7వమైలు,మోకాళ్ళమిట్టలో "నిత్యసంకీర్తనార్చన"**

**తిరుపతి గంగమ్మజాతరకు రూ.50లక్షలు**



తిరుమల,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:

కలియుగవైకుంఠం తిరుమలకు కాలినడకన వచ్చే భక్తులకు మరింత ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా. వేంకటేశ్వరస్వామి గానామృతాన్ని వీనులవిందుగా వినిపించేందుకు మూడుచోట్ల" నిత్యసంకీర్తనార్చన"కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందుకు కాలినడకమార్గంలోనిగాలిగోపురం, 7వమైలు ఆంజనేయస్వామి విగ్రహం,మోకాళ్ళమిట్ట వద్ద ఈ సంకీర్తనార్చన ఏర్పాటుకు నిర్ణయించారు. సోమవారం ఉదయం అన్నమయ్యభవనంలో టిటిడిపాలకమండలిసమావేశం జరిగింది. సమా వేశంలో చర్చించి తీసుకున్న పలు నిర్ణయాలను టిటిడి ఛైర్మన్ భూమన కరుణా కర్‌రెడ్డి, ఈఓ ఏవి ధర్మారెడ్డిమీడియాకు వెల్లడించారు. టిటిడిలో వివిధ విభా గాల్లో పనిచేస్తున్న 9వేలమంది కార్పొరేషన్, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మి కులకు భారీగా వేతనాలు పెంచారు.తిరుపతి పుట్టినరోజు పండుగ ఫిబ్రవరి 24ని టిటిడి అధికారికంగా నిర్వహించేందుకు క్యాలండర్‌లో పవిత్రరోజు చేర్చారు.టిటిడి అటవీవిభాగంలో విధులునిర్వహిస్తూ లక్ష్మీశ్రీనివాస మ్యాన్‌వపర్ కార్పొరేషన్‌లో ఉన్న ఉద్యోగులను తిరిగివారి సొసైటీలకు బదిలీచేసి వేతనాలు పెంపు, బస్సు పాసుల జారీకి ఆమోదం. వడమాలపేట మండలం పాదిరేడు అరణ్యంకండ్రిగ వద్ద టిటిడి ఉద్యోగులకు కేటాయించిన ఇళ్ళస్థలాల అభివృద్ధి ఛార్జీలకు తుడకు 8.16కోట్లుచెల్లించేందుకు నిర్ణయం. తిరుమల తరహాలో తిరుచానూరును తీర్చిదిద్దడంలో భాగంగా పద్మావతి అమ్మవారి ఆలయంలో అత్యంత ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా 3.89 కోట్లరూపాయలతో సుందరంగా లైటింగ్ ఏర్పాటు చేయనున్నారు. తిరుమలలో సప్తగిరివిశ్రాంతి భవనంలో 1,4 బ్లాక్‌లు ఆధునీకరణకు 3.19కోట్లు మంజూరు.ప్రధాన జలాశయాలు పాప వినాశనం, ఆకాశగంగ,కుమారధార, పసుపు ధార ఇతర ప్రాంతాల్లోని 682 మోటార్ పంపుసెట్ల స్థానంలో కొత్తవాటిని అమ ర్చేందుకు 3.15కోట్లు నిధులు మంజూరు. తిరుపతినగరగ్రామదేవత తాతయ్య గుంట గంగమ్మ జాతర నిర్వహణకు టిటిడి నుండి 50లక్షలు రూపాయలు మంజూరుకు ఆమోదించారు. తిరుపతిలో హరారేరామ హరేకృష్ణరోడ్డులోని ఆదాయపు పన్ను విభాగం కార్యాలయం వెనుకవైపు ఖాళీస్థలంలో 7.51కోట్ల రూపాయలతో నూతన స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఆమోదించారు. స్విమ్స్ ఆస్పత్రి అనుబంధంగా ఉన్న పద్మావతి జనరల్ ఆస్పత్రిలో సాధారణ వ్యాదులకు ఆరోగ్యశ్రీ కార్డుఉన్న రోగులకు నగదు రహిత వైద్యసేవలందించేందుకు నిర్ణయం తీసుకున్నారు కాలినడక మార్గంలో గాలిగోపురం, నరసింహ స్వామి ఆలయం వద్ద ముగ్గుబావుల ఆధునీకరణకు నిర్ణయం తీసుకుని మంచినీటిని వినియోగించుకోవాలని తీర్మానించారు. సమావేశంలో టిటిడి ఈఓ ఏవి ధర్మారెడ్డి, బోర్డు సభ్యులుచెవిరెడ్డిమోహిత్‌రెడ్డి, శిద్దా వీరవెంకటసుదీర్‌కుమార్, వై.సీతారా మిరెడ్డి, సిద్దవటం యానాదయ్య, జెఈఓ వీరబ్రహ్మం,సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి,విఎస్ఓ నందకిశోర్, పిఆర్ఓ నీలిమ పాల్గొన్నారు.

# కుప్పం ప్రజలూ నా వాళ్లే...!

**చంద్రబాబుకు మించి ప్రజలకు మంచి చేశా : సిఎం వైఎస్ జగన్**

**- కుప్పానికి నీళ్లిచ్చామని సగర్వంగా చెబుతున్నా !!**

**పేదలకు మంచి చేసే నేను కావాలా..వాడుకుని వదిలేసే బాబు కావాలా !!**



ప్రజలకు అభివాదం చేస్తున్న సిఎం





జగన్ గుండిశెటిపల్లి బహిరంగసభలో ప్రసంగిస్తున్న సిఎంజగన్, హాజరైనజనం ,

శాంతిపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

కుప్పం ప్రజలుతన వాళ్లేనని కుప్పం ప్రజలకు చంద్రబాబుకు మించి తాను మంచి చేసినట్లు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం శాంతిపురం మండలంగుండిశెట్టిపల్లివద్ద జరిగినబహిరంగ సభలో సిఎం పాల్గొని ప్రసంగించారు. కుప్పానికి హంద్రీ–నీవా కాలువల ద్వారా కృష్ణాజలాలు అందించామని సగర్వంగా చెబుతున్నానని పేర్కొన్నారు. కుప్పం ప్రజలు కూడా ప్రజలకు మంచి పనిచేసే జగన్‌కావాలా,ఎన్నికల్లోవాడుకునివదిలేసేచంద్రబాబుకావాలాఅని నిర్ణయించుకోవా లన్నారు. కుప్పం ప్రజలతో చంద్రబాబుకు ప్రయోజనం లేదని కుప్పం ప్రజలకు అండగా నిలిచేఆలోచన కూడా లేని కుప్పంలో సొంతిల్లు కట్టుకోలేని చంద్రబాబు ను ప్రజలు నిలదీయాలన్నారు. ఎక్కడో శ్రీశైలంలో ఉన్న కృష్ణాజలాలు 672 కి.మీ.ల దూరం మేరప్రవహించి కుప్పంకు రావడం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించే రోజుఅన్నారు. కుప్పం నియోజకవర్గంలో 214.81 కోట్లతో 0.61 టిఎంసిల సామర్థ్యంతోపాలారు ప్రాజెక్టు, 524కోట్లతో యామనూరు, మాదనపల్లి ప్రాంతాల్లో 2 టిఎంసిల నీటి నిల్వ కోసం రిజర్వాయర్ల నిర్మాణానికి పరిపాలనా పరమైన అనుమతులు ఇచ్చామని వచ్చే టర్మ్‌లో ఈ మూడు ప్రాజెక్టులు పూర్తి చేస్తానని సిఎం జగన్ ప్రకటించారు. ప్రస్తుతం కృష్ణాజలాల ద్వారా 6300 ఎకరాలకు సాగునీరు, 110 చెరువులకు నీరు నింపనున్నట్లు తెలిపారు. కుప్పానికి నీళ్లు తెచ్చింది, రెవెన్యూ డివిజన్ చేసింది, మున్సిపాలిటీ, సబ్‌డివిజన్ ఇచ్చింది మీ బిడ్డ సిఎం జగన్ అన్నారు. హెరిటేజ్ కోసం మూసివేసిన చిత్తూరు డెయిరీని తెరిపించి అమూల్ సంస్థ ద్వారా పాడి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించినట్లు పేర్కొన్నారు. జిల్లాకురావాల్సి న వేలూర్ మెడికల్ కాలేజ్‌ను చంద్రబాబు నాయుడు, రామోజీరావులుముందుకుతీసుకెళ్లలేదని మరలా తాము పునఃప్రారంభి ంచామన్నారు.కుప్పంమున్సిపాలిటీకి 66కోట్ల నిధులు అభివృద్ధికి కేటాయించామ న్నారు. తాను కుప్పం, అమరావతి ఎక్కడ ఉన్నా పేదరికాన్నిచూసి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నానన్నారు. కుప్పంలో సంక్షేమ పథకాల ఘనత నాదే : కుప్పం నియోజకవర్గంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత తనదేనని సిఎం జగన్ పేర్కొన్నారు. కుప్పంలో 87941 కుటుంబాలు ఉండగా అందులో 82039 కుటుంబాలకు నవరత్నాలు పథకాలు93.29శాతం మేర అందాయన్నారు. ఇది మనసున్నపాలన కాదా అని ప్రశ్నించారు. వివిధ సంక్షేమ పథకాల కింద కుప్పంలో అక్క చెల్లెమ్మలకు 1400కోట్లు ఇచ్చామన్నారు. గత చంద్రబాబు పాలనలో అరకొరగా పింఛన్లు వెయ్యి రూపాయలను ముష్టివేసినట్లు ఇచ్చేవారని అదే తన హయాంలో ప్రతినెలా 1వతేదివాలంటీర్లు ఇళ్ల తలుపుతట్టి అవ్వాతాతలు, వితంతు,వికలాంగు లకు పింఛన్లు అందిస్తున్నారన్నారు. మూడు రెట్లు పింఛను పెంచిన ఘనత తమదేనన్నారు. ఒక్క కుప్పంలోనేపింఛన్లకు 507 కోట్లు ఇస్తున్నామన్నారు. కుప్పంలో సంక్షేమ పథకాల అమలుకుకూడాచంద్రబాబుతనవారు,కానివారు అని విభజించి అందించారన్నారు. అర్హులైన ఓ ఒక్కరూ మిస్ కాకుండా పథకాలను అందిస్తున్నానన్నారు. చంద్రగిరిలో 17వేల ఓట్లతో ఓడిపోయి బిసిలుఅధికంగా ఉన్న కుప్పంకు వచ్చిన చం ద్రబాబుకు కుప్పం ప్రజలకు తోడుగా ఉండాలనే ఆలోచనలేదని ఆయన ఎలాంటి ప్రేమ చూపుతున్నారో ప్రజలేఅర్థం చేసుకోవాలన్నారు.

**భరత్‌ను గెలిపించండి**

**గుండెల్లో పెట్టుకుని మంత్రిని చేస్తా :**

ఈసారి ఎన్నికల్లో కుప్పం నుంచి భరత్‌ను గెలిపిస్తే గుండెల్లో పెట్టుకుని మంత్రిని చేస్తానని సిఎం జగన్‌పేర్కొన్నారు.ఎమ్మెల్సీ పదవితోనేకుప్పం అభివృద్ధికి భరత్ కృషి చేస్తున్నాడని అదే గెలిపిస్తే మంత్రిగా తన కేబినెట్‌లో తీసుకుని కుప్పంను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ కుప్పం ప్రజల కోరికను సిఎం జగన్ ఇచ్చిన మాట మేరకు నెరవేర్చారన్నారు. కుప్పంలో చంద్రబాబు చేయలేని పనులు సిఎం జగన్ చేశారన్నారు. అసలు జగన్ భయానికే చంద్రబాబు కుప్పం వస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ సిఎం నారాయణస్వామి,మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అంబటిరాంబాబు, రోజా,ఎంపిలు మిథున్‌రెడ్డి, రెడ్డెప్ప, జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు,ఎమ్మెల్సీ లుభరత్, డా॥ సిపాయి సుబ్రమణ్యం, తలశిల రఘురాం,ఎమ్మెల్యేవెంకటేగౌడ,ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ విజయానందరెడ్డి, రెస్కోఛైర్మన్ సెంధిల్‌కుమార్, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, కార్పొరేషన్ ఛైర్మన్లు వనిత శ్రీను, భవానమ్మ, డిసిసిబి ఛైర్మన్ రెడ్డెమ్మ, ఎంపిపి వసుంధర కోదండరెడ్డి, జడ్పీటిసి శ్రీనివాసులు, నేతలు చక్రపాణిరెడ్డి, దండపాణి, పెద్దన్న,నాగమ్మ చెంగప్ప,కృష్ణమూర్తి, భాస్కర్‌రెడ్డి,జగదీష్‌నాయుడులు పాల్గొన్నారు.

## రమణదీక్షితులకు ఉద్వాసన

**స్వాముల మధ్య అంతర్యుద్ధం !**

**-నిందారోపణలు చేయడమే కారణం**



తిరుమల,పిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:

టిటిడిపై గత ఐదేళ్ళుగా ఆయన చేస్తున్న ఆరోపణలకు ఎట్టకేలకు పాలకమండలి చెక్‌పెట్టింది. స్వామివారిచెంత అర్చకత్వంలో ఎంతో అనుభవం ఉన్న, ప్రధాన అర్చకుడుగా విశేష సేవలందించిన డాక్టర్ రమణదీక్షితులు ఇటీవల చేసిన నిందారోపణలతో ఆయనకు ఉద్వాసన పలికారు. ఇటీవల రోజుల్లో తిరుమల ఆలయంలోని ప్రధాన అర్చకులు,అర్చకుల సేవలపై,వైఖానస ఆగమోక్తంగా కైంక ర్యాలు నిర్వహించడం లేదని, స్వామివారికి నైవేద్యం సమర్పించడంలేదని, భక్తు ల మనోభావాలు దెబ్బతీసేవిధంగా జియ్యంగార్లు వ్యవహారంపై ఆయన బలమైన ఆరోపణలు చేయడంతో రమణదీక్షితులును విధుల నుండి తొలగించాలని తీర్మానం చేసినట్లు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి వెల్లడించారు.

## శ్రీహథీరాంజీ మఠం తాత్కాలిక మహంత్‌గా ఓం ప్రకాష్ దాస్



తిరుపతిరూరల్, ఫిబ్రవరి26 ప్రభాతవార్త:

శ్రీ హథీరాంజీ మఠం తాత్కాలిక మహంత్‌గా ఓం ప్రకాష్ దాస్ నియమితులైనట్లు మఠం పరిపాలన అధికారి కె.రమేష్‌నాయుడు తెలిపారు. హైకోర్టు తీర్పు అనుసరించి, ధార్మిక పరిషత్ ఆదేశాల మేరకు హథీరాంజీ మఠం తాత్కాలిక మహంత్‌ను నియామకమైనట్లు తెలిపారు. ధార్మిక పరిషత్ ఆదేశాల మేరకు తాత్కాలిక మహంత్ పదవికి 8మంది ధరఖాస్తు చేసుకోగా అనుభవం కలిగిన ఓం ప్రకాష్ దాస్‌ను మహంత్‌గా ధార్మిక పరిషత్ ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఓం ప్రకాష్ దాస్ తిరుమలలో జపాలిలో పూజారిగా ఉన్నారని, గతంలో మఠం తరపన శ్రీవారికి నవనీత హారతి ఇచ్చేవారని తెలిపారు. మహంత్ ఓం ప్రకాష్ దాస్ మఠం సంబంధించిన ఆలయాల్లో పూజ, కైంకర్యాలు నిర్వహిస్తారని తెలిపారు.

**మఠం పరిపాలన అధికారిగా రమేష్ నాయుడు**

శ్రీ హథీరాంజీ మఠం పరిపాలనాధికారిగా కె.రమేష్ నాయుడు నియమితులైనట్లు తెలిపారు. శ్రీహథీరాంజీ మఠానికి సంబంధించి భూ వ్యవహారాలు, పాలనా బాధ్యతలను రమేష్‌నాయుడు చూసుకోనున్నారు. ఈ సందర్భంగా రమేష్‌నాయుడు మీడియాతో మాట్లాడుతూ పేద ప్రజలు కష్టించి సంపాదించిన సొమ్ముతో మఠం భూములు కొనుగోలు చేసి నష్టపోరాదని సూచించారు. మఠం కబ్జాదారుల చేతిలో పేదలు బలైతున్నారని, తక్కువ ధరకే ఇండ్ల స్థలాలు వస్తున్నాయనే ఆశతో మఠం స్థలాలు కొనుగోలు చేస్తున్నారన్నారు. కబ్జాదారుల మోసపూరిత మాటలను నమ్మరాదని సూచించారు. మఠం భూములలో నిర్మితమైన అక్రమ కట్టడాలను తొలగిస్తామని హెచ్చరించారు.

## సిఎం సహాయ నిధి ద్వారా రూ.16 లక్షలు బాధితులకు ఆర్థిక సహాయం

**మంత్రి ఆర్కె రోజా**



నగరి రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వ్యవహారాల యువజన సర్వీసుల క్రీడా శాఖ మంత్రి ఆర్కె రోజా నగరి మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గంలోని విధి వక్రీకరించడంతో విషాదం నిండిన కుటుంబాలకు ప్రభుత్వ అప్పన్న హస్తం అందించింది. కష్టమంటూ గడప తొక్కే వారికి మంత్రి ఆర్కె రోజా అండగా నిలుస్తున్నారు. వారి కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక సహకారం అందిస్తూ వారిని ఆదుకుంటున్నారు. ఇలా నియోజకవర్గంలో బాధింపుకు గురైన 12 మందికి ఆదివారం సిఎం సహాయ నిధి ద్వారా 16 లక్షల రూపాయిలు ఆర్థిక సాయం అందించారు. బాధిత కుటుంబాలకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని ఆమె నిరూపించారు. ఆర్థిక సహాయం అందుకున్న బాధితులు ఆనందభాష్పాలతో మంత్రికి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో శ్రీకాళహస్తి రైల్వేస్టేషన్

**-రూ.11.79కోట్లతో తొలివిడతలో అభివృద్ధి**



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

ప్రయాణీకుల అవసరాలను తీర్చే విధంగా అమృత్‌స్టేషన్ పథకంలోనికి శ్రీకాళహస్తి తీసుకురావడంతో అభివృద్ధి చెందుతుందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోలా.ఆనంద్ కుమార్ అన్నారు. భారతీయ జనతాపార్టీ యొక్క కేంద్రప్రభుత్వం శ్రీకాళహస్తి ప్రజలకు మరియు శ్రీకాళహస్తి దేవస్థానానికి వచ్చే వేలాది మంది భక్తులకు మెరుగైన సేవలందించేందుకు శ్రీకాళహస్తి రైల్వేస్టేషన్‌ను అమృత పథకంలోనికి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చేర్చడం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలు గర్వించదగ్గ విషయమని పేర్కొంటూ ప్రధానమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం శ్రీకాళహస్తి రైల్వేస్టేషన్‌లో అభివృద్ధి పనులకు వర్చువల్‌గా దేశం మొత్తం మీద రూ.41వేల కోట్లు వ్యయంతో 554 రైల్వేస్టేషన్లు, 1500 వరకు అండర్ మరియు ఓవర్ బ్రిడ్జిలను తొలి విడతగా పునఃప్రారంభ శంకుస్థాపన పరివర్తనకు న్యూభారత్‌కోసం కొత్త రైల్వే నినాద కార్యక్రమానికి నరేంద్రమోడీ శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు గరికపాటి రమేష్‌బాబు, పార్టీ కో కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యంరెడ్డి, తిరుపతి జిల్లాఅధ్యక్షులు చంద్రప్ప, స్టేషన్లు ఏరియా ఏఎన్ఎం హరికృష్ణారెడ్డి, స్టేషన్ మాస్టర్ మన్మోహన్, రాష్ట్ర కార్యదర్శి కె.రాజేశ్వరి, జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటి గోపాల్, వేదాం.కృష్ణయ్య, మద్దువాసుయాదవ్, ఈగలబాలాజీ, అమ్మపాలెం రమణారెడ్డి, ప్రశాంతిరాజు, నవీన, చాగణంశైలజ, ఉమాసింగ్, కన్నావెంకటేశ్వర్లు, జివి.అమర్నాథ్, ధర్మయ్య, నాగరాజు, కోనేటి అయ్యప్ప, గాండ్ల శివ, పుచ్చకాయల రమేష్‌యాదవ్, కందాటి మునిరాజ, పుణ్యండిల్లీకుమార్, హరి, భరత్, నాని చెంచురెడ్డి తదితర బిజెపి నేతలు, రైల్వే అధికారులు పాల్గొన్నారు.



## చంద్రగిరి మార్గంలో లెవల్‌క్రాసింగ్ రైల్వేగేట్ ప్రారంభం

తిరుపతి,ఫిబ్రవరి 26ప్రభాతవార్త:

సామాన్యులకు మరింత చేరువగా రైల్వేలను తీసుకురావడంలో కేంద్రప్రభుత్వం కృషి జరుగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. తిరుపతిలో చంద్రగిరి మార్గంలో ఏర్పాటుచేసిన రైల్వే లెవెల్ క్రాసింగ్ రైల్వేగేటు-100ను సోమవారం మధ్యాహ్నంగా వర్చువల్‌విధానంలో మోదీప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బాగాంధీట్రస్ట్ ఛైర్మన్, రైల్వేప్రయాణీకుల అభివృద్ధిసలహామండలి మాజీ సభ్యుడు డాక్టర్ పిసిరాయలు, బిజెపినేతలు భానుప్రకాష్‌రెడ్డి, గుండాల గోపీనాథరెడ్డి, సామంచి శ్రీనివాస్, సుబ్రమణ్యంయాదవ్, మల్లారపు రవిప్రసాద్, డాక్టర్ శ్రీహరిరావు,సుబ్రమణ్యంరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థినులకు జ్ఞాపికలు ప్రదానం చేశారు.

## స్పందనలో ప్రజా సమస్యలకు మొదటి ప్రాధాన్యత : ఎస్పీ



తిరుపతి క్రైం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం స్పందన కార్యక్రమాన్ని ఎస్పి మల్లిక గర్గ్ ఆదేశాల మేరకు దిశ డిఎస్పి కాటమరాజు, ఎస్బి సిఐ రాజశేఖర్ నిర్వహించి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, సమస్యలకు సానుకూలంగా స్పందించి, ప్రతి ఒక్కరి కేసు విషయాలను ఖుశలంగా అడిగి తెలుసుకుని సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం తెలిపారు. స్పందన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి న్యాయం చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించకూడదని పోలీస్ అధికారులను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆర్థిక పరమైన నేరాలు , ఆస్తి తగాదాలు, ఇతరత్రా కారణాలతో ప్రజలు ఫిర్యాదులు చేశారు.

## వైఎస్ఆర్ ఆసరా చెక్కులు పంపిణీ



గూడూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో వైఎస్ఆర్ నాలుగవ విడత ఆసరా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ, వైకాపా సిఈసి సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి తదితరులకు మహిళలు ఘన స్వాగతం పలికారు. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వైసిపి నాలుగవ విడత ఆసరాకు సంబంధించి ఐదు కోట్లా ఆరు లక్షల రూపాయిలు నగదు చెక్కును పొదుపు సంఘాలకు అతిధుల చేతుల మీదుగా అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కిరణ్ కుమార్, వైకాపా నాయకులు చేవూరి విజయ మోహన్ రెడ్డి, మల్లు విజయ కుమార్ రెడ్డి, బాబు రెడ్డి, రాజారెడ్డి, సురేష్ రెడ్డి, సాయి, తదితరులు పాల్గొన్నారు.




## కుప్పం అభివృద్ధికి రైల్వే కీలకం

### - ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

### - అమృత్ భారత్ పథకంలో అభివృద్ధి పనులు ప్రారంభం

కుప్పంరూరల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

కుప్పం అభివృద్ధికి రైల్వే శాఖ కీలకమని ఎమ్మెల్సీ,సమన్వయకమిటీ చైర్మన్,ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు.సోమవారం అమృత్ భారత్ స్టేషన్లలో అభివృద్ధి పనులను దేశ ప్రధాని మోడీ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈసందర్భంగా రైల్వే శాఖ ఉన్నతాధికారులు మాట్లాడుతూ అమృత్ భారత్ పథకంలో భాగంగాదేశంలోని 554 రైల్వే స్టేషన్‌ల పునరాభివృద్ధికి భారత ప్రధాని



రైల్వే ఉన్నతాధికారులకు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్సీడా॥ కంచర్ల శ్రీకాంత్

నరేంద్రమోడీ శంకుస్థాపన చేశారన్నారు. అంచెలంచెలుగా కుప్పం రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్సీ డా॥ కంచర్ల వివిధ రైల్వే సమస్యలపై ఉన్నతాధికారులకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ మునిరత్నం, బిజెపి కన్వీనర్ శివశంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి తులసినాథ్, జనసేన డా॥ నరేష్, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంపై ప్రతిఒక్కరికీ అవగాహన అవసరం

### - నెహ్రూ యువకేంద్ర జిల్లా యువజన అధికారి ప్రదీప్‌కుమార్

చిత్తూరురూరల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:



రాజ్యాంగం, పార్లమెంట్ విధి విధానాల పట్ల ప్రతి ఒక్కరికీ అవగాహన ఎంతో అవసరంవని నెహ్రూయువకేంద్ర జిల్లా యువజన అధికారి ప్రదీప్‌కుమార్ అన్నారు. సోమవారం స్థానిక ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో నెహ్రూయువకేంద్ర, జిల్లా స్త్రీ, శిశుసంక్షేమ శాఖ సంయుక్తంగా జిల్లా స్థాయి నైబర్హుడ్ యూత్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులోభాగంగా విద్యార్థులకు మాక్ పార్లమెంట్, ఓటరు అవగా హన, బేటి బచావో బేటి పడావో కార్యకమాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలలపరిరక్షణ అధికారి దాసరి సుబ్రమణ్యం, ఎస్వీకళాశాల డైరెక్టర్ సుబ్రమణ్యం,కళాశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటస్థలానికి హద్దులు, దారి చూపండి...!

చౌడేపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

ఆటస్థలానికి హద్దులుతోపాటు దారిచూపించాలని విద్యార్థులు రెవిన్యూ అధికారు లను కోరారు.స్థానిక ప్రభుత్వజూనియర్‌కళాశాలకు స్థానికులైన గాజుల బాల సిద్ధప్ప స్థలాన్ని విరాళంగాఅందించారు. అయితేఆటస్థలం లేక విద్యార్థులు ఇబ్బం దులు పడుతున్నారు. దీంతో కళాశాలకు ఆనుకొనే వున్న కొంతమేర ప్రభుత్వ స్థలంలో అధ్యాపకులు సొంత నిధులతో మట్టితో చదును చేయించారు. కాగా ఆస్థలాన్ని సర్వేచేయించి దారిచూపిస్తే విద్యార్థులకు సౌకర్యవంతంగా వుంటుందని డిటి మాధవికివిన్నవించారు. స్పందించిన ఆమె విచారించి చర్యలు తీసుకొంటా మని వారికి హామీ ఇచ్చారు.

## శాంతిపురం సభకు తరలిన వైకాపా శ్రేణులు



చౌడేపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి శాంతిపురంసభకు మండలం నుంచి వైకాపా శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. వారితోపాటు ఐకెపి సంఘమిత్రలు, మహిళలు ప్రత్యేకవాహనాలో బయలుదేరారు. ఎంపిపి గాజుల రామ్మూర్తి, జడ్పీటీసీ నడింపల్లి దామోధర్‌రాజు, వైకాపామండలాధ్యక్షుడు కూరపర్తి అంజిబాబు, మాజీ ఎంపిపి రుక్మిణమ్మ, సర్పంచ్‌శ్రీరామ్‌భరత్‌వరుణ్, ఎంపిటీసీ రూపారేఖా, తొండా శ్రీరాములు, ఐకెపి ఏపిఎంనర్వోత్తమరెడ్డి సభకు తరలివెళ్ళారు.

## జిందాల్ పవర్ ప్లాంట్ దాతృత్వంతో మరుగుదొడ్ల భవనం ప్రారంభం

చిల్లకూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

చిల్లకూరు మండలంలోని చింతవరంలోని రేస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జిందాల్ పవర్ ప్లాంట్ లిమిటెడ్ కంపెనీ సహకారంతో నిర్మించిన మరుగుదొడ్ల భవనాన్ని వారు శిలాఫలకం ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎస్ఆర్ నిధులు ద్వారా పేద విద్యార్థులు చదువుకునే రేస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు జిందాల్ పవర్ ప్లాంట్ సహకారంతో మరుగుదొడ్ల భవనం నిర్మించి ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చింతవరం హైస్కూల్ హెడ్మాస్టర్ శివ సుబ్రమణ్యం, పాఠశాల చైర్మన్ వెంకటసుబ్బయ్య, కరస్పాండెంట్ బాల చెన్నయ్య, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## సమాజానికి ఉపయోగపడేలా ప్రాజెక్టులు తయారు చేయాలి

### -ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్



వెదురుకుప్పం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : విద్యార్థులలో దాగిఉన్న ప్రతిభాపాటవాలు వెలికితీయడం వలన వారు తయారు చేసే ప్రాజెక్టులు సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని వెదురుకుప్పం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అన్నారు. చిత్తూరులో నిర్వహించిన ప్రాజెక్టు ప్రదర్శనలో పాఠశాల విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టు ద్వితీయ ఉత్తమ స్థాయి దక్కించుకోవడంతో సోమవారం అభినందన సభ ఏర్పాటు చేసి, విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో అంతర్గతంగా దాగిఉన్న శాస్రీయ పరిజ్ఞానంతో పాటు వారిలో ఉన్నటువంటి నాయకత్వ లక్షణాలు, వ్యవస్థాపక మరియు యాజమాన్య పద్ధతులను అభివృద్ధి పరచడంకు జిల్లాలో ఎంటర్ ప్రెన్యువియల్ మైండ్ సెట్ డెవలప్‌మెంటట్ కార్యక్రమంను రాష్ట్ర ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తుందన్నారు. ఇందులో భాగంగా తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుని చేత వారానికి చొప్పున శిక్షణ ఇప్పించి జిల్లా స్థాయిలో ప్రాజెక్టులు తయారు చేసి అందజేయడం జరుగుతుందన్నారు. అలా వెస్ట్ వాటర్ బ్యాటిల్స్ అండ్ బేవరేజస్ బ్యాటిల్ టు రెడ్యూస్ ప్లాస్టిక్ పొల్యూషన్ అనే ప్రాజెక్టును హిందూ, నవ్యలు తయారు చేసి అందజేశారు. వారి ప్రాజెక్టుకు జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం నిలవడం జరిగిందన్నారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టు ఉత్తమంగా ఎంపిక కావడం పై వారిని అభినందించారు.అలాగే వారిని ప్రోత్సహించి గైడ్‌గా వ్యవహరించిన జీవశాస్త్ర ఉపాధ్యాయులు దైవశిఖామణి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## 29న ఉమ్మడి జిల్లా సీనియర్ పురుషుల కబడ్డీ జట్టు ఎంపిక

చిత్తూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: నాగలాపురం బాయ్స్ హాస్టల్ గ్రౌండ్‌లో ఈ నెల 29వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు చిత్తూరు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో పురుషుల సీనియర్ కబడ్డీ జట్టు ఎంపిక జరుగుతుందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మమత, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్.రవీంద్రరెడ్డిలు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపిక పోటీలు సర్పంచ్ చిన్నదొరై, ఎంపిపి సింధుశ్యామ్‌ల ఆధ్వర్యంలో జరుగనుందన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు 85 కేజీలలోపు బరువు కలిగి వుండటంతో పాటు ఆధార్ కార్డు, పాస్‌పోర్టు ఫోటోలు కచ్చితంగా తీసుకురావాల్సి వుంటుందన్నారు. ఎంపికైన క్రీడాకారులు మార్చి 3 నుండి 5వ తేదీ వరకు విశాఖపట్నంలో ఆంధ్రా కబడ్డీ అసోసియేషన్ తరపున జరిగే స్త్రీ, పురుష కబడ్డీ పోటీల్లో చిత్తూరు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## 8న కాణిపాకంలో మహాశివరాత్రి వేడుకలు

కాణిపాకం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో వచ్చేనెల 8న మహాశివరాత్రి వేడుకలనుఘనంగా నిర హించనున్నట్లు ఆలయ ఛైర్మన్ మోహ న్‌రెడ్డి, ఈఓ వెంకటేశులు తెలిపారు. ఈమేరకు మహాశిరాత్రి సందర్భంగా ప్రధాన ఆలయంలో ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.రాత్రి స్వామి,అమ్మవార్లకు గ్రామోత్సవం వుంటుందని వారు తెలిపారు. అలాగేదేవస్థానం అనుబంధ ఆలయమైన మరగదాంభిగా సమేత మణికంఠేశ్వరా లయంలో స్వామివారికి మహాన్యాసకపూర్వక రుద్రాభిషేకం, లింగోద్భవ కాలాభిషేకాలు జరుగుతాయన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య

పెద్దపంజాణి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :

మండలంలోని రామాపురం సమీపంలోని సిల్క్‌ఫాం వద్ద ఓ మామిడితోటలో ఓ వ్యక్తి ఉరివేసుకుని మృతిచెందిన సంఘటన సోమవారం వెలుగుచూసింది.పోలీసుల కథనంమేరకు వివరాలిలా.. కర్ణాటకరాష్ట్రం చిక్‌బళ్ళాపూర్ జిల్లా కుడేరుపాళ్యకు చెందిన తిమ్మప్ప కుమారుడు వెంకటేశప్ప(50) బట్టందొడ్డి(రామాపురం) సమీపంలోని సిల్క్‌ఫాం వద్ద ఓ మామిడితోలో చెట్టుకు ఉరివేసుకుని ఉండడాన్ని స్థానికులు గుర్తించి సమాచారం అందించారని పోలీసులు తెలిపారు.మృతదేహాన్ని పంచనామాకు తరలించి కేసు నమోదుచేసినట్లు పోలీసులు తెలిపారు,అయితే మృతుడు కర్ణాటకనుంచి వచ్చి ఇక్కడ ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడో అనేవివరాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సిఎం జగన్ సమక్షంలో వైకాపాలో చేరిన వెంకటరమణ



కుప్పంరూరల్,ఫిబ్రవరి 26ప్రభాతవార్త

కుప్పంకు చెందిన తెదేపా నేత, మాజీ వార్డు సభ్యుడు వెంకటరమణ (నాను) సోమవారం సిఎం వైఎస్ జగన్ సమక్షంలో తెదేపాను వీడి వైకాపాలో చేరారు. ఈయన గతకొంతకాలంగా తెదేపా కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో సిఎం జగన్ సమక్షంలో వైకాపాలో చేరారు.

## కుప్పంకు తరలి వెళ్ళిన వైకాపా నాయకులు

పాలసముద్రం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:



కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలంలో కుప్పం నియోజకకవర్గానికి కృష్ణా జలాలు విడుదల చేయడానికి విచ్చేసిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కార్యక్రమానికి సోమవారం మండల వైకాపా అధ్యక్షుడు తులసీయాదవ్ ఆధ్వర్యంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్ళారు. ఈ సందర్భంగా వైకాపా మండల అధ్యక్షుడు తులసీయాదవ్ మాట్లాడుతూ గతంలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు కుప్పం నియోజకవర్గానికి హంద్రీ-నీవా బ్రాంచ్ కెనాల్ ద్వారా కృష్ణా నదీ జలాలను శ్రీశైలం ప్రాజెక్టు నుండి తీసుకువచ్చారన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే 2024 ఎన్నికల్లో సైతం వైకాపా విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## యువత క్రీడల్లో రాణించాలి:ఎమ్మెల్సీ మురళీధర్

గూడూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

గూడూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో యువ క్రీడాకారులలో ప్రతిభను వెలికితీసి ప్రోత్సాహించేలా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించినట్లు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, గూడూరు వైకాపా ఇంచార్జ్ మేరగ మురళి అన్నారు. వైకాపా ముఖ్య నాయకులు యద్దల నరేంద్ర రెడ్డి దాతృత్వంతో నిర్వహిస్తున్న వైఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా స్థానిక పాలిటెక్నిక్ కళాశాల క్రీడాప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా విచ్చేసి బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రోత్సాహన్ని యువత సద్వినియోగం చేసుకుని క్రీడల్లో రాణించాలన్నారు. అదే విధంగా బాధ్యతతో మెలుగుతూ తల్లిదండ్రుల కలలను నెరవేర్చేలా క్రమశిక్షణ కలిగిన జీవన శైలిని యువత అలవర్చుకోవాలన్నారు. విద్య ఉపాధి రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నతంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. వైఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన వినయ్ బ్లాస్టర్స్‌కు ట్రోఫి, 15 వేల రూపాయిలు ప్రైజ్ మనీ, రన్నర్స్‌గా నిలిచిన గాంధీ నగర్ ఈలెవన్స్ జట్టుకు ట్రోఫి, 10 వేల రూపాయిలు ప్రైజ్ మనీ మేరిగ మురళి చేతులు మీదుగా అందజేసారు. బెస్ట్ బ్యాట్స్మాన్‌గా నిలిచిన సాయి, బెస్ట్ బౌలర్‌గా పోలయ్యలకు 1116 రూపాయిలు చొప్పున ప్రోత్సాహక బహుమతి అందించారు. మండల వైకాపా యువజన విభాగం అధ్యక్షులు కొండల విద్యాసాగర్, ప్రభు, ఆర్ముగం, చెరుకూరు మురళీల నేతృత్వంలో ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు వాయుగుండ్ల నాగరాజు, అట్ల శ్రీనివాసులు రెడ్డి, ఎంపిపి బూదురు గురవయ్య, వైసిపి యువజన విభాగం రాష్ట్రకార్యదర్శి కొండూరు సునీల్ రెడ్డి, మండల వైకాపా యువజన విభాగం అధ్యక్షులు కొండల విద్యాసాగర్, చెరుకూరు మురళీ, కొట్టు అశోక్, యుద్దల పనీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## భూములు పంచాలని సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

వెంకటగిరి టౌన్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

పేదలకు భూములు పంచాలని సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. సిఐటియు కార్యాలయం దగ్గర నుండి పెట్లూరు గ్రామ దళిత గిరిజనుల భూ సమస్య పరిష్కారం చేయాలని కోరుతూ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం వెంకటగిరి ఏరియా ఆర్గనైజర్ వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ పెట్లూరు గ్రామంలో దళిత గిరిజనులు ఆక్రమణలో ఉన్న భూముల్ని వారికే పంపిణీ చేయాలని శాశ్వత హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. సర్వే నెంబరు ఒకటిలో 238.98 సెంట్లు, సర్వే నెంబర్ 12 - 1లో 519 ఎకరాల 98 సెంట్లు చొప్పున ప్రభుత్వ భూములు ఉన్నాయని అన్నారు. ఈ ప్రభుత్వ భూములు గిరిజనులకు పంపిణీ చేయాలని అన్నారు. గత పది సంవత్సరములు నుండి గ్రామ దళిత గిరిజనులు 100 కుటుంబాల వారు చెట్టు పుట్ట కొట్టుకుని ఆక్రమణ చేసుకుని ఉన్నారని అన్నారు. ఫారెస్టు వారు అడుగడుగునా అడ్డుపడుతున్నారని అన్నారు. పరంబోకి భూమిగా ఉన్న ఫారెస్టు కాకపోయినా ఎస్సి, ఎస్టీలను భూముల్లోకి వెళ్ళనివ్వకుండా అడ్డుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు బి. గోపాల్, పెట్లూరు గ్రామ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రమణయ్య, లోకనాథం, సుబ్బు రామయ్య, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వండి

సిఎంను కోరిన నేదురుమల్లి

వెంకటగిరి టౌన్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

వెంకటగిరి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని సిఎం జగన్మోహన్ రెడ్డిని వైసిపి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి కోరారు. సిఎం జగన్మోహన్ రెడ్డిని రేణిగుంట విమానాశ్రయంలో నేదురుమల్లి కలిశారు. ఆల్తూరుపాడు రిజర్వాయర్ తదితర అభివృద్ధి పనులకు నిధులు కావాలని కోరారు. వెంకటగిరి నియోజకవర్గ రాజకీయాలపై సిఎం కొంత సేపు మాట్లాడారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా, తిరుపతి జిల్లా, రాజకీయాలపై కూడా రాంకుమార్ రెడ్డితో సిఎం చర్చించారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## విద్యుత్ షాక్ గురై పెయింటర్ మృతి

గూడూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

గూడూరు పట్టణంలోని సనత్ నగర్ ప్రాంతంలో ఓ నూతన భవనం వద్ద పెయింట్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై పెయింటర్ మృతి, మరొకరికి గాయాలు అయినా సంఘటన చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు గూడూరు మసీదు వీధి ప్రాంతానికి చెందిన పెయింటర్ అబ్జల్ (53), అల్లాబాక్షులు నూతన భవనం వద్ద పెయింట్ పనులు నిర్వహిస్తున్నారన్నారు. ప్రమాదవశాత్తు మిద్దె మీద ఉన్న 11కెవి విద్యుత్ వైర్లు తగిలి అబ్జల్ మృతి చెందాడు. అల్లాబక్షుకి గాయాలయ్యాయి. ఇద్దరిని గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, ఒక కుమార్తె ఉన్నారు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పల్స్‌పోలియోను విజయవంతం చేయండి

నాయుడుపేట టౌన్ 26 ప్రభాతవార్త

మార్చి 3న నిర్వహించే పల్స్‌పోలిను విజయవంతం చేయాలని డాక్టర్ చైతన్య అధికారులను కోరారు.ఆయన సోమవారం దొరవారిసత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశావర్కర్లు,వైద్యసిబ్బందికి పల్స్ పోలియోపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## అవినీతిని నిరూపిస్తే మూడింతలు చెల్లిస్తా...

### మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



వెంకటగిరి టౌన్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

నాలుగో వార్డు బీసీ కాలనీలో రోడ్డు వేయకనే అధికారంలో ఉన్నపుడు తమ పార్టీ వారు నిధులు స్వాహా చేశారని అధికార పార్టీ నాయకులు చేసిన ఆరోపణలు అవాస్తవాన్ని మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. నాలుగవ వార్డు బీసీ కాలనీ తదితర ప్రాంతాల్లో ఆయన భవిష్యత్తు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్డు నిర్మించుకుని నిధులు స్వాహా చేశారని నిరూపిస్తే మూడింతలు ఎక్కువగా డబ్బులు ఇస్తానని వైసిపి నాయకులకు ఆయన ఛాలెంజ్ చేశారు. వైసిపి ప్రభుత్వంలో అవినీతి ఎక్కువగా ఉందని విమర్శించారు. మాఫియా ద్వారా వైసిపి నేతలు కోట్ల రూపాయిలు సంపాదించుకుంటున్నట్లు చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వాలు ఇచ్చిన గృహాలు పెద్దవని, ఈ ప్రభుత్వంలో ఇచ్చే గృహాలు ఇద్దరు కూడా నివాసం ఉండలేరని చెప్పారు. నాలుగో వార్డులో ఎలాంటి అభివృద్ధి లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు విమర్శించారు. నాసిరకం మధ్యం సేవించి ప్రజలు అనారోగ్యం పాలు అవుతున్నట్లు తెలిపారు. ఇంటింటికి తిరిగి భవిష్యత్తు గ్యారెంటీ బాబు షూరిటీ కరపత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ పి. రాజేశ్వరరావు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కెవికె ప్రసాద్ నాయుడు, మాజీ కౌన్సిలర్ పి. విశ్వనాథం, నాయకులు గంగాధర్, సత్యనారాయణ, నరసింహులు, చంద్రారెడ్డి, సుధాకర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## నరేంద్రమోదీ మూడోసారి ప్రధాని కావాలి

కోట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

నరేంద్రమోదీ మూడోసారి ప్రధాని పీటంపై కూర్చోబెట్టుకోవాల్సిన ఆవశ్యకత ఉందని రాష్ట్ర భాజపా కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు అన్నారు. ఆయన సోమవారం కోటలో విలేకర్లతో మాట్లాడుతూ అవినీతి రహిత పరిపాలన సాగిస్తూ దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటిన గొప్ప నాయకుడిగా మోదీ నిలిచారన్నారు. అభివృద్ధి సంక్షేమంతో పాటు దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరిస్తూ జాతి గౌరవాన్ని పెంపొందించారన్నారు. జాతీయ రహదారుల విస్తరణ, రైల్వేస్టేషన్ల ,ఆధునికీకరణ, విమానశ్రయాల పెంపు, పేదలందరికి నాణ్యమైన బియ్యం, కరోనా వ్యాక్సిన్ పంపిణీ, ప్రజలందరికి ఆయుష్మాన్ భారత్ వంటి ఏన్నో కార్యక్రమాలను మోదీ హయాంలో అమలయ్యాయన్నారు. దాంతో అన్ని వర్గాల ప్రజల సంతోషంగా ఉన్నారన్నారు.

## చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

### డాక్టర్ మస్తాన్ యాదవ్



వెంకటగిరి టౌన్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే అభివృద్ధి సాధ్యమని టిడిపి రాష్ట్ర గిరిజన కాలనీలో భవిష్యత్తు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టిడిపి అమలు చేసే సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తేనే మేలు జరుగుతుందని చెప్పారు. తాను అందరికీ అందుబాటులో ఉండి సేవ చేసుకుంటానని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు నాయుడు సిఎం కావాలని తెలిపారు.

## తెలుగుదేశం పార్టీని గెలిపించండి

### - సునీల్ కుమార్ ఇంటింటి ప్రచారం

కోట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని గెలిపించాలని గూడూరు టిడిపిఅభ్యర్థి పాశం సునీల్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం కోటలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీలో భాగంగా ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇం టింటా పాశం సునీల్‌కుమార్‌కు ప్రజలు బ్రహ్మ రథం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయ కులు, మండల కన్వీనర్ సర్తోతమ్‌రెడ్డి, పలగాటి భాస్కర్‌రెడ్డి, జలీల్ అహ్మద్, వెంకన్నపాలెం సర్పంచ్ మధుయాదవ్, జిల్లా బిసిసెల్‌నాయకులు తీగల సురేష్‌బాబు, తూపిలిరాధాకృష్ణరెడ్డి, కందల బాలకృష్ణయాదవ్, మండల కన్వీనర్ సర్వోత్తమరెడ్డి, ఎంపిటిసిదారాసురేష్, దొరువుకట్ట శ్రీధర్‌రెడ్డి, వాకాడు మండల కన్వీనర్ మధురెడ్డి, చిట్టమూరు మండల కన్వీనర్ కిషోర్‌నాయుడు, మర్రిపోలయ్య, జితేంద్రరెడ్డి, అనిల్, నౌషద్, చంద్రశేఖర్‌తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

కోట,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోట మండల చిట్టేడు ఆరోగ్య ఉప కేంద్రం వైద్యాధికారి డాక్టర్,నాగరాజు కోరారు.సోమవారం ఆరోగ్య ఉప కేంద్రంలో ఆయన ఎఎన్ఎం, ఆశ వర్కర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 3 తేది నుంచి మూడు రోజుల పాటు అప్పుడే పుట్టిన చిన్నారుల నుంచి ఐదేళ్ళ లోపు (0.5) సంవత్సరాల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసేలా ప్రత్యేక్క కార్యక్రమాలు చేపట్టి అవగాహన కల్పించాలని సూచించారు.

## విద్యుత్ మీటర్లు ఇవ్వండి

నాయుడుపేట టౌన్, 26 ప్రభాతవార్త ;

నాయుడుపేట పొగొట్టాం కాలనీవాసులకు విద్యుత్ మీటర్లు ఇవ్వాలంటూ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రఫీ ఆధ్వర్యంలో కాలనీవాసులు స్థానిక విద్యుత్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. గత 15సంవత్సరాల నుండి పొగొట్టాం కాలనీలో విద్యుత్‌మీటర్లులేక ఇబ్బంది పడుతున్నారని, అధికారులు తక్షణమే స్పందించాలన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

వాకాడు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

మార్చి 3వ తేది నుండి 5 వరకు జరిగే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని డాక్టర్ దీప్తి తెలిపారు. సచివాలయ బూత్‌లెవల్‌గా పనిచేయాలని, ప్రతిఒక్కరూ పనిచేసి విజయవంతం చేయాలని ఆమె సిబ్బందిని కోరారు.

## పురుగులమందు తాగి యువకుడు మృతి

నాయుడుపేట టౌన్ 26 ప్రభాతవార్త

నాయుడుపేట పట్టణంలోని శ్రీరామ్‌నగర్ కాలనిలో పల్లాం రమేష్(35)పురుగుల మందుతాగి సోమవారం మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు.. పల్లాం రమేష్ కోటలో నివాసం ఉంటూ నాయుడుపేటలో కూలి పనులు చేసుకొంటూ జీవనం సాగిస్తున్నారు.ఆయనకు భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఇప్పటివరకు సజావుగా సాగిన వారి కాపురం గతకొంత కాలం నుండి రమేష్ మద్యనికి భానిసై భార్యతో గొడవపడేవాడు.కుటుంబ కలహాలు కారణంగా నాయుడుపేటలోని శ్రీరామ్‌నగర్‌లో పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు.స్థానికులు గుర్తించి 108సహాయంతో చికిత్సనిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు పోలీసులు తెలియజేశారు.మృతదేహాని పంచనామ అనంతరం వారికుటుంబ సభ్యులకు అప్పగించి కేసునమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నట్లు నాయుడుపేట సిఐ సుదాకర్‌రెడ్డి తెలిపారు.

## వైభవంగా త్రిలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట

గూడూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



గూడూరు రూరల్ మండల పరిధిలోని మేకనూరు గ్రామంలో గ్రామ పెద్దలు, దేవస్థాన కమిటీ సభ్యులు సహకారంతో త్రిలింగేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం శివలింగ ప్రతిష్ట, కలిశ స్థాపన, హోమాలు, కుంభాభిషేకం వంటి కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, వైసిపి నాయకులు గోర్ల విజయరమేష్, ఎన్. కృష్ణయ్య, తిరుపాలయ్య, శ్రీనివాసులు, పి. రమణయ్య సాదరంగా ఆహ్వానించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొ, పూజ కార్యక్రమాలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## రైతులపై కాల్పులు అమానుషం

గూడూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ టవర్ క్లాక్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఢిల్లీ సరిహద్దుల్లో రైతులపై కేంద్ర ప్రభుత్వం జరుగుతున్న నిరంకుశ దాడులను వెంటనే నిలుపుదల చేయాలని, రైతు సంఘాలు, కార్మిక సంఘాల సమన్వయ కమిటీ పిలుపు మేరకు రైతులకు మద్దతుగా వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ హర్యానా ఢిల్లీ సరిహద్దుల్లో రైతులపై కాల్పులు జరిపి యువ రైతు మరణానికి కారణమైన, హర్యానా పోలీసులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ సిఫారసుల ప్రకారం చట్టం చేయాలని, రైతుల రుణాలు మాఫీ చేయాలని, విద్యుత్ రంగ సంస్కరణలు నిలిపేయాలని కోరారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అమలు చేయాలని, సమగ్ర పంటల భీమా అమలు చేయాలని తెలిపారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మికుల హక్కులను పునరుద్ధరించాలని, రైతులు పండిస్తున్న అన్ని పంటలకు కనీస



మద్దతు ధరలు చట్టం కేంద్ర ప్రభుత్వం వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సిహెచ్ ప్రభాకర్, సిఐటియు పట్టణ అధ్యక్షులు బివి రమణయ్య, కార్యదర్శి ఎస్. సురేష్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి శశి కుమార్, ఎస్కె కాలేషా, ఏంబేటి చంద్రయ్య, బి. చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## అర్హత ఉన్నప్పటికీ ఎన్ఆర్ఇజిఎస్ ఉద్యోగులకు అన్యాయం

**-కంప్యూటర్ ఆఫరేటర్స్, అకౌంట్స్, టెక్నికల్ అసిస్టెంట్స్‌కు పదోన్నతి కల్పించాలి -అర్హతను బట్టి పదోన్నతి కల్పించకపోతే సమ్మెకు పిలుపు -ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని జె.సి.కి వినతి**



తిరుపతి ఫిబ్రవరి ప్రభాతవార్త 26: మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్స్‌కు, కంప్యూటర్ ఆఫరేటర్స్, అకౌంట్ అసిస్టెంట్స్‌కు అర్హతను బట్టి పదోన్నతి కల్పించి, కేడర్‌ను ఫిక్స్ చేయాలని కంప్యూటర్స్ ఆఫరేటర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎ.గోవర్ధన్ యాదవ్ డిమాండ్ చేసారు. ఈ మేరకు సోమవారం టెక్నికల్ అసిస్టెంట్స్ జిల్లా అధ్యక్షుడు వెంకట చలప తితో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్‌కు వినతిపత్రం అందజేసారు. గ్రామీణా భివృద్ధి శాఖ ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది అయిన కంప్యూటర్ ఆఫరేటర్స్, అకౌంట్ అసిస్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్స్‌కు గ్రేడ్ ఫిక్స్ చేయుటలోను, కేడర్ ఫిక్స్ చేయుటలోను గత 10 సంవత్సరాలుగా అన్యాయం జరుగు తుందని ఆవేదన వ్యక్తం చేసారు. ఉపాధిహామీ సిబ్బందికి జరిగిన అన్యాయంపై రాష్ట్ర జెఏసి యూనియన్ పిలుపు మేరకు జె.సి.కి సమ్మె నోటీసు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు చలపతి, గోవర్ధన్ మాట్లాడుతూ ఎన్ఆర్ఇజిఎస్ చట్టం మేరకు ఆంధ్రప్రదేశ్ నందు ఉపాధి హామీ సిబ్బంది రిక్రూట్‌మెంట్ 2006 సంవత్సరములో జరిగినట్లు తెలిపారు. డిస్ట్రిక్ సెలెక్షన్ కమిటీ (డియస్సీ) ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ ప్రకారం వ్రాత పరీక్ష, నైపుణ్యత పరీక్ష ద్వారా ఎంపికైనట్లు తెలిపారు. గ్రూపు-1, గ్రూపు-2 అధికారులకు బేసిక్ జీతాలు ఆధారంగా 2010 పిఆర్సీ ప్రకారం గ్రేడ్స్ ఫిక్స్ చేసి జీతాలు పెంచడం జరిగిందని తెలిపారు. అలాగే ఎన్ఆర్ఇజిఎస్‌లో ఏపిఓలకు కూడా 2010 పిఆర్సీ అను సరించి గ్రేడ్స్ ఫిక్స్ చేసారని తెలిపారు. ఎన్ఆర్ఇజిఎస్‌లో గత 18 సంవత్స రాలుగా పనిచేస్తున్న కంప్యూటర్ ఆఫరేటర్స్, అకౌంట్ అసిస్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్స్ గ్రేడ్స్ ఫిక్స్, కేడర్ ఫిక్స్ చేయుటలో అన్యాయం జరుగుతుంద న్నారు. డ్రైవర్స్‌కు ఇచ్చే గ్రేడ్స్ (బి.2.4)తో జీతాలు చెల్లిస్తున్నారని వాపోయారు. ఉపాధిహామీ పథకంలో పనిచేసే ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బందైన కంప్యూటర్ ఆఫరేటర్స్, అకౌంట్ అసిస్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్స్‌కు 2010 పిఆర్సీ మేరకు డిపిఓ గ్రేడ్స్‌లో ఫిక్స్ చేసి, బి 2,4 నుండి బి 4.1 (ఇన్‌టైల్ గ్రేడ్) వరకు 7గ్రేడ్స్ ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. ఉపాధిహామీ సిబ్బంది సాంబశివరావు, సోము,మునిరాజ, లీల,రవి,సుధాకర్, క్రిష్ణయ్య, వినోద్ లీలావతి, జయంతిలు పాల్గొన్నారు.

### ఎన్నికల కురుక్షేత్రానికి తొట్టంబేడు ప్రజలు సిద్ధం : బియ్యపుశ్రీవాణి

తొట్టంబేడు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : ఎన్నికల కురుక్షేత్రానికి తొట్టంబేడు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎంఎల్ఏ బియ్యపు మధుసూధన్‌రెడ్డి సతీమణి బియ్య పుశ్రీవాణి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని కాసరం మరియు కొండ్రాజుపల్లి గ్రామాల్లో ఆమె పర్యటించారు. ఈసందర్భంగా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నకు తోడుగా ఉండాలని కరపత్రాలను పంపిణీచేస్తూ జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు చేరుతున్నాయా?లేదా అని తెలుసుకున్నారు. అర్హత ఉన్న ప్రజలకు జగనన్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని వాలంటీర్ల ద్వారా తెలుసుకున్నారు. అనంతరం బియ్యపుశ్రీవాణి, ఎంపిపి ఉన్నం నిర్మలను గ్రామస్తులు, నాయకులు పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉన్నం వాసుదేవనాయుడు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు డిల్లీబాబు, కోవిచంద్రయ్యనాయుడు, పిఎసిఎస్ ఛైర్మన్ పి.మణిబాబు నాయుడు, శ్రీరాములురెడ్డి, అలంకార్, రంగయ్య, సురేష్‌రెడ్డి, పాపయ్య, మధురెడ్డి, రఘునాథ్‌రెడ్డి, శంకరయ్య, రాఘవులు, ప్రభాకర్, ప్రసాద్, గిరిరెడ్డి, గంగాధరం, గురుమూర్తి, వేమాలయ్య, గౌస్‌బాష, భాస్కర్, చంద్రయ్య, నాగరాజు, జగదీష్, శ్రీనివాసులు మరియు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### గిరిజనాభివృద్ధి గోపాలన్న హయాంలోనే



శ్రీకాళహస్తిరూరల్,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గిరిజనులకు సముచిత స్థానం కల్పించి వారి అభివృద్ధికి కృషి చేసింది ఒక్క గోపాలకృష్ణారెడ్డియే అని సోమవారం నియోజకవర్గ తెలుగుదేశం ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి, బొజ్జల బృందమ్మలు తెలిపారు. ఊరందూరు గ్రామంలో వారు గిరిజనులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి గిరిజనులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.గిరిజనులకు రాజకీయంగా గుర్తింపు ఇచ్చారన్నారు. గిరిజన అడపిల్లలు, మగపిల్లలు చదువుకుంటే వారికి ప్రభుత్వాలు కల్పిస్తున్న రిజర్వే షన్లు సఫలీకృతమౌతాయని భావించి వారిని చదువుపట్ల ఆకర్షించుటకు గిరిజన బాలికల గురుకులంను ఏర్పాటు చేయటమే కాకుండా శాశ్వత భవనాల నిర్మాణానికి తెలుగుగంగ ఆవరణలో స్థలం కేటాయించారన్నారు. బుచ్చినాయుడు కండ్రిగ పేరుతో మంజూరు అయిన గురుకులాన్ని శ్రీకాళహస్తి పట్టణ నడిబొడ్డులో ఏర్పాటు చేసిన ఘనత ఆయనదే అన్నారు. రాజకీయంగా గిరిజనులకు సంబం ధించిన రిజర్వేషన్లను అమలు చేసారన్నారు. శ్రీకాళహస్తి మున్సిపల్ చైర్మెన్‌గా ఎస్‌టిని నియమించిన ఘనత గోపాలకృష్ణారెడ్డిదే అని వివరించారు. అంతేకాక ప్రభుత్వ పరంగా వారికి మంజూరు చేసే పథకాలను అమలు చేయటంలో కూడా తు.చ.తప్పక పాటించారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం గిరిజనులకు ఉచిత విద్యుత్ ఇవ్వగా 90శాతం సబ్సీడితో ఎస్‌టి కార్పొరేషన్ రుణాలను అందించార న్నారు. అంతేకాక కార్పొరేషన్ ద్వారా భూములు అందించి వాటి అభివృద్ధికి దోహదం చేసారన్నారు. ఆయన వారసుడుగా బొజ్జల సుధీర్‌రెడ్డిని గెలిపించాలన్నారు. సుబ్బరామయ్య, నాగమణి, సుబ్బయ్య తదితరులు ఉన్నారు.

### ప్రైవేటు పాఠశాల వ్యవస్థాపకులు హఠాన్మరణం



శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : శ్రీకాళహస్తిలోని అగ్రహారంలో శ్రీనివాస భారతి పాఠశాలను ఏర్పాటు చేసి ఎందరికో విద్యాబోధనలు అందిస్తూ నిరుపేదలకు కూడా కార్పోరేట్‌స్థాయి విద్యను అందిస్తూ అందరికి మంచిగా ఉంటూ కాలం గడిపిన తులసీ కుమార్ (60) హఠాన్మరణం చెందారు. ఆదివారం రాత్రి కూడా పలువురితో మాట్లాడిన తులసి రాత్రి హఠన్మరణం చెందినట్లు తెలిసింది. ఆయన మృతికి పట్టణ ప్రముఖులు, పాఠశాలల నిర్వాహకులు సంతాపాలు తెలిపారు.తులసికి భార్య,ఇద్దరు ఆడబిడ్డలున్నారు.

### దేశం పార్టీ టిక్కెట్టు నాదే! పోటీ చేసేది నేనే!!

**ఉపాధి కావాలంటే యువత చైతన్యవంతులు కావాలి: బొజ్జల సుధీర్‌రెడ్డి**



శ్రీకాళహస్తిరూరల్,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తనకే టిక్కెట్టు ఇవ్వనున్నదని తానే రెండవ సారి పోటీ చేస్తున్నానని,ఉమ్మడి పార్టీల అభ్యర్థినీ నేనే అని బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు.సోమవారం ఆయన మండలంలోని ఊరందూరు గ్రామంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసారు.ఆయన మాట్లాడుతూ పార్టీ టిక్కెట్టు గురించి ఎవరికీ రెండవ ఆలోచన అవసరం లేదన్నారు. అధిష్టానం రెండవ జాబితాలో తన పేరును ప్రకటిస్తుందని స్పష్టం చేసారు. విలేకరులు ఈ సీటును ఉమ్మడి పొత్తులో వేరే పార్టీలకు కేటాయించనున్నట్లు నియోజకవర్గంలో జరుగుతున్న ప్రచారాన్ని ప్రశ్నించగా ఉమ్మడి పార్టీల అభ్యర్థి కూడా తానే నని సుధీర్‌రెడ్డి స్పష్టం చేసారు.శ్రీకాళహస్తినియోజకవర్గాన్ని తన తండ్రి గోపాలకృష్ణారెడ్డి అభివృద్ధి పరచినట్లు అభివృద్ధి పరుస్తానన్నారు. యువతకు ప్రాధాన్యత ఇస్తామని వారికి ఉపాధి కల్పనకు పరిశ్రమలు తీసుకువస్తా మన్నారు. ఎవరో తెచ్చిన పరిశ్రమలు తాము తెచ్చామని చెప్పుకోమని అలాగే గోడల మీద శిలాఫలకం ఫ్లెక్సీలు వేసుకునే మనస్తత్వం తనది కాదన్నారు.యువతకు ఉపాధియే ప్రధానంగా పరిశ్రమలను ఆహ్వానిస్తామని పరిశ్రమలు స్వతంత్రంగా నడుపుకొనుటకు తమ వంతు సహకారం అందిస్తాం తప్ప వేధించమని సుధీర్‌రెడ్డి అన్నారు.

**మొదటి సారి ఓటు వేసే యువత ఆలోచించండి:**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మొదటి సారి ఓటు వేయనున్న యువత ఆలోచించి ఓటు చేయాల న్నారు. మళ్ళీ ఒక్కసారి వలలో పడితే ఇక జీవితాంతం బాధలను అనుభవించాల్సి ఉంటుందని సుధీర్‌రెడ్డి తెలిపారు. ఒకనాడు శ్రీకాళహస్తి పరిసరాల్లోని పరిశ్రమల్లో యువతకు అవకాశం కల్పించే వారన్నారు. కానీ నాలుగేళ్ళుగా గతంలో పని చేసే కార్మికులను ఇళ్ళకు పంపి ఏజెన్సిలు ఏర్పాటు చేసుకొని కంపెనీలను భయపెట్టి తమ అనుచరులను నియమించుకున్నారన్నారు. బాధితుల గోడుపట్టించుకునే దిక్కులేదన్నారు.

**అధికార పార్టీ అవినీతి చిట్టా ఆధారాలతో ఉంది:**

నియోజకవర్గంలో అధికార పార్టీ అవినీతి అక్రమాల చిట్టా మా వద్ద ఉంది. ఎన్నికల సమయంలో అధారాలతో బయటపెడతామని సుధీర్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలలో జరిగిన అభివృద్ధిపై 'శ్వేత'పత్రం విడుదల చేయగలరా? అని ప్రశ్నించారు.వారు సాగించిన అరాచక పాసలలో పరిశ్రమలను వేధించినది? ఇసుక అక్రమరవాణా, ప్రభుత్వ భూముల కబ్జా, లేఅవుట్లు, రాజీవ్‌నగర్‌లో నాయకుడు ఆయన అనుచరుల దందా, ఆయన అండదండలతో విచ్చల విడిగా పట్టాలున్నా అక్రమించుకొని అమ్ముకోవటాలను బయట పెడతామని సుధీర్‌రెడ్డి వివరించారు.ఈ విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు డాక్టర్ కృష్ణయాదవ్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

### పిల్లమేడు, దైనేడు గ్రామాల్లో తెదేపాకు తగ్గని ఆదరణ

తొట్టంబేడు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా మండలంలోని పిల్లమేడు, దైనేడు గ్రామంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి ప్రచారాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా ఆమెకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతినాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు గాలి మురళీ నాయుడులు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆమె గ్రామంలో పర్యటిస్తూ కరపత్రాలను పంపిణీచేస్తూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని ఆదరించాలని, బొజ్జలసుధీర్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్ళి అభ్యర్థించారు. గ్రామాల్లో రిషితారెడ్డికి పిల్లమేడు, దైనేడు గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించడంతోపాటు ఆమెను దుశ్శాలువ, పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో జడ్పీటిసి అర్చనాదేవి, మునిరాజనాయుడు, మాజా జడ్పీటిసి వెంకటచలం, బాలకృష్ణ, చంద్రశేఖర్, వెంకటసుబ్బయ్య, కృష్ణయ్య, సురేష్, బాలకృష్ణ, ధనంజయులు, గోపాల్, గోవర్ధన్, రామయ్య, బూత్ ఇన్‌ఛార్జిలు బాలకృష్ణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సిఎంను సత్కరించిన ఆర్టీసి వైస్ చైర్మన్



శ్రీకాళహస్తి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : కుప్పం పర్యటనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి శ్రీకాళహస్తి ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి, ఏపిఎస్ఆర్టీసి వైస్ ఛైర్మన్ మిద్దెల హరిలు మర్యాదపూర్వకంగా కలసి దుశ్శాలువతో సత్కరించి శ్రీకాళహస్తీశ్వరుని తీర్థప్రసాదాలను అందించారు. ఈసందర్భంగా జగన్‌మోహన్‌రెడ్డికి మిద్దెలహరి ధన్యవాదాలు తెలిపారు.

### అరుణకుమారికి డాక్టరేట్ ప్రదానం



తిరుపతి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఫార్మసీ విభాగం పరిశోధన విద్యార్థిని డి.ఆర్.అరుణకుమారికి మహిళా యూనివర్సిటీ సోమవారం డాక్టరేట్ ప్రదానం చేసింది. వై.ఇందిరా ముజీబ్ పర్యవేక్షణలో స్టడీస్ ఆన్ డెవలప్‌మెంట్ ఆఫ్ బ్రెయిన్ టార్గెటెడ్ డ్రగ్ డెలివరీ సిస్టమ్స్ ఆఫ్ సెలెక్టడ్ సిఎన్ఎస్ డ్రగ్స్ అనే అంశం పై అరుణకుమారి సమర్పించిన పరిశోధన గ్రంధానికి ఆమెకు డాక్టరేట్ ప్రదానం చేసినట్టు మహిళా వర్సిటీ డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య జీవనజ్యోతిఓప్రకటనలో తెలిపారు. అరుణకుమారిని పలువురు అభినందించారు.

### అందరి సహకారంతో మండలాభివృద్ధి : ఎంపిపి

పుత్తూరురూరల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: ప్రజాప్రతినిధులు, అధికారులసహకారంతో మండలాన్ని అన్నిరంగాల్లో అభి.వృద్ధి చేయనున్నట్లు ఎంపీపీ మునివేలు తెలిపారు. పుత్తూరు మండల పరిషత్ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని పంచాయతీల్లో అభివృద్ధి పనులు చేపట్టామ న్నారు. ఉద్యానశాఖ అధికారి వెంకట సౌజన్య మాట్లాడుతూ మామిడి పూత దశలో ఉందని, రైతులు సస్యరక్షణ చర్యలతో పూతను కాపాడు కోవాలన్నారు. శాఖల వారిగా ఎంపిడిఓ ప్రసాద్‌స మీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వైస్ఎంపీపీలు మునస్వామిరెడ్డి,విమలమ్మ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

### దోర్నకంబాల అభివృద్ధికి రూ.10 కోట్లు



చంద్రగిరి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : దోర్నకంబాల పంచాయతీ సమగ్రాభివృద్ధికి రూ.10 కోట్లు వ్యయం చేసినట్లు వైసిపి యువజన నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి తెలిపారు. దోర్నకంబాలలో సోమవారం ఆయన గడపగడపకు మన ప్రభు త్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లా డుతూ పంచాయతీలో సిసి రోడ్లు, మురుగునీటి కాలువలు, జగనన్న కాలనీ ఇళ్ళ నిర్మాణం,సచివాలయభవనం,హెల్త్‌సెంటర్,రైతుభరోసాకేంద్రం,దోర్న కంబాల- చంద్రగిరి మధ్యన రూ.50 లక్షలతో రోడ్డు మరమ్మతులు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మావిళిరెడ్డిగారి హేమేంద్రకుమార్ రెడ్డి, జడ్పీటిసి చిల్లకూరి యుగంధర్ రెడ్డి, సర్పంచ్ గౌతమి, డివిజన్ పార్టీ అధ్యక్షుడు పసల నాగరాజ,మాజీఎంపిపి కల్లూరి కుసుమకుమారి, సోనీ, తదితరులు పాల్గొన్నారు.

### పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఇంటర్ ప్రశ్నాపత్రాలు

చంద్రగిరి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: ఇంటర్మీడియెట్ ప్రశ్నాపత్రాలుసోమవారంచంద్రగిరి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నట్లు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మార్చి 1 నుండి ఇంటర్మీడియెట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయనీ, ప్రస్తుతం ఒక సెట్ ప్రశ్నాపత్రాలు వచ్చినట్లు తెలిపారు. అదే విధంగా మరో రెండు సెట్లు మంగళవారం వస్తాయన్నారు.

### కన్నుల పండువగా సహస్రకళశాభిషేకం



చంద్రగిరి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: తొండవాడ పంచాయతీలో వెల సిన శ్రీ ఉగ్రప్రత్యంగిరా కాళీ పీఠంలో పీఠాధిపతి సూరిస్వామి ఆలయ 15వవార్షికోత్సవ ఉత్సవాలలో సోమవారం సహస్రకళశా భిషేకం కన్నుల పండువగా నిర్వహించారు. ఇందులో భాగంగా వేదపండితులు జి.సీతారామశాస్త్రి, కార్య నిర్వహకులు పూజారి శివశంకరప్రసాద్, వడికాసుల రామ మూర్తి నాయుడు ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. ప్రాతఃకాలార్చన, చండీహోమము, గాయత్రి హోమ ము,జయాదిహోమం, మహాపూర్ణాహుతి, కలశోద్వాసన నిర్వహించారు.

### టిడిఆర్ బాండ్లలో కుంభకోణం వెలికితీస్తాం : టిడిపి



తిరుపతి,ఫిబ్రవరి 26ప్రభాతవార్త: తిరుపతిలో మాస్టర్‌ప్లాన్ రోడ్లపై వైసిపి నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని, అయితే ఎంత అక్రమాలు జరిగాయనేది త్వరలోనే బాధితులతో కలసి నిజాలు వెల్లడిస్తామని టిడిపి నేతలు సుగుణమ్మ, నరసింహయాదవ్ తెలిపారు. వైసిపి నేతలు తిరుపతి అభివృద్ధి అంటూ అవాకులుచవాకులు పేలుతున్నారని, అయితే ఏ మేరకు టిడిఆర్ బాండ్లలోనిజాలుత్వరలోనే వెల్లడిస్తామని అన్నారు. సోమవా రంజయహో బిసి సమావేశంలో పాల్గొన్న నేతలు రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అక్రమాలు, తిరుపతిలో వైసిపి నేతల భూకబ్జాలపై మండిపడ్డారు.

### నిబద్ధతతో పనిచేయడండి - ఎస్పీ మల్లిక గర్గ్



రేణిగుంట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: పోలీసు అధికారులు,సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వహించి శాంతి భద్రతలను పరిరక్షించాలని తిరుపతి జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్ రేణిగుంట పోలీసు సబ్ డివిజన్ అధికా రులను సిబ్బందిని ఆదేశించారు. రేణిగుంట విమా నాశ్రయ పోలీస్‌స్టేషన్‌లో సబ్ డివిజన్ స్థాయి పోలీ సుల నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని సోమవారం ఎస్పీనిర్వహించారు.ఈసందర్భంగా ఆమె మాట్లా డుతూ స్టేషన్ ఆఫీసర్లు రానున్న సార్వత్రిక ఎన్నికలనుదృష్టిలోఉంచుకునిపల్లెల్లో గ్రామసభలు నిర్వహిం చాలన్నారు. ఎన్నికల పట్ల అవగాహనకల్పించాలని తెలిపారు.సమస్యలు ఏమైనా ఉంటే గ్రామాల్లోని పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించ డంలో పోలీసుల పాత్ర ముఖ్యమైనదన్నారు. సమావేశంలో డీఎస్పీ భవ్యకిషోర్, అర్బన్ సీఐ మల్లికార్జున్, రూరల్ సీఐ సుబ్బరాయుడు, ఏర్పేడు సీఐ శ్రీరామ్ శ్రీనివాస్, రేణిగుంట అర్బన్ ఎస్ఐ అరుణ్‌కుమార్‌రెడ్డి, గాజుల మండ్యం ఎస్ఐ ధర్మారెడ్డి, ఏర్పేడు ఎస్ఐ జిలాని, సబ్ డివిజన్ పరిధిలోని పలువురు ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

### ఇంటింటికి బీజేపీ



రేణిగుంట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: బీజేపీ అధిష్టానం పిలుపు మేరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ఆదేశాలతో శ్రీకాళహస్తి నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి, రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు చంద్రప్పసూచనల మేరకు బీజేపీ శ్రేణులు సోమవారం ఎల్లమండ్యం ఎస్టీకాలనీలో ఇంటింటికిప్రచారంచేశారు. కార్యక్రమం లో బీజేపీ జిల్లా కార్యదర్శి బీడీ బాలాజీ, మండల బీజేపీ ఇన్‌చార్జి లింగారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మండలబీజేపీ అధ్యక్షురాలు తేజవతి, పార్టీ ప్రధాన కార్యదర్శులు పూజారి ప్రేమ్‌కుమార్‌రెడ్డి, ఏకాంబరం వెంకటేష్‌రెడ్డి, అమ్మగుంట తిరుపాల్, మండల యువ మోర్చా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### నారాయణవనంలో బిజెపి ప్రజాపోరు కార్యక్రమం

నారాయణవనం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : నారాయణవనం, సముదాయం, కశింమిట్ట పంచాయితీల్లో సోమవారం రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజాపోరు కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ సీనియర్ నాయకులు తంజామోహన్, కుమరేషన్ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ప్రజాపోరు లక్ష్యమన్నారు.

### పేద పిల్లలకు నోటు పుస్తకాలు, పెన్నుల వితరణ



నారాయణవనం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న తల్లి లేదా తండ్రి లేని పిల్లలకు ఆంగ్ల ఉపాధ్యాయులు పివి ఈశ్వర ప్రసాద్ తండ్రి పిఎస్ వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా పేద పిల్లలు 50మందికి నోటుపుస్తకాలు, పెన్నులను అందించారు.ఈ కార్యక్రమంలో బాలురఉన్నత పాఠశాల హెడ్‌మాస్టర్ సులోచన, పిడిలు జయప్రకాష్, సదాశివం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### తుమ్మలగుంట చెరువు ఆచూకీ తెలపండి

**-తిరుపతిరూరల్ పోలీసులకు, ఆర్డీఓ ఏఓకు బడి సుధా యాదవ్ ఫిర్యాదు**



తిరుపతిరూరల్, ఫిబ్రవరి26 ప్రభాతవార్త: అన్యాక్రాంతమైన తుమ్మలగుంట చెరువు ఆచూకీని తెలియజేయాలని, కనపడని చెరువును వెతికిపెట్టాలని రాష్ట్ర ఓబిసి ఫోరం కన్వీనర్ బడి సుధాయాదవ్ డిమాండ్ చేసారు. తుమ్మలగుంట చెఱువు ఆచూకి తెలియజేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఈఎస్ఐ ఆసుపత్రి దగ్గర నుండి ముత్యాలరెడ్డిపల్లి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీగా బయలుదేరి సి.ఐ తమీమ్ అహ్మద్‌కు వినతిపత్రం అందజేసారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం వద్దకు చేరుకుని ఏ.ఓకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా బడి సుధాయాదవ్ మాట్లాడుతూ దాదాపు 100 ఎకరాలలో వున్న తుమ్మలగుంట చెరువును క్రీడా మైదానంగా మార్చివేసారని, కోట్లాది రూపాయల తుడ నిధులను దుర్వినియోగం చేసారని ఆరోపించారు. తుమ్మలగుంట చెఱువు నిండితే దాదాపు 180 ఎకరాల ఆయకట్టుతో తుమ్మలగుంట గ్రామంతో పాటు పరిసర గ్రామాల పోలాలు కూడా పచ్చగా ఉండేవని తెలిపారు. చెఱువుల అన్యాక్రాంతంతో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని, ఎన్నిబోర్లు వేసి నీళ్ళుపడటం లేదన్నారు. తుమ్మలగుంట చెఱువును పరిరక్షణ కోసం ఎంతదూరమైన వెళతానని స్పష్టం చేసారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చెఱువు అన్యాక్రాంతంపై చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు.

### మద్య నిషేధంపై మాట తప్పిన జగన్ : గాలి భానుప్రకాశ్

పుత్తూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : మాట తప్పను...మడమ తిప్పనని ప్రగల్భాలు పలికే జగన్మోహన్‌రెడ్డి మద్య నిషేధం విషయంలో మాట తప్పారని తెలుగుదేశం పార్టీ నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాశ్ విమర్శించారు. రాష్ట్రంలో మద్య నిషేధం చేసిన తర్వాతే ఓట్లు అడుగుతానని చెప్పిన ముఖ్యమంత్రి జగన్ నిషేధం మాట అటుంచి తన 57 నెలల పాలనలో సుమారు 2 లక్షల కోట్ల నాసిరకం మద్యం విక్రయించి వాటి ద్వారా సమకూరిన ఒక లక్ష కోట్ల ఆదాయాన్ని తాడేపల్లి ప్యాలెస్‌కు తీసుకెళ్లాడని ఆరోపించారు. దేశమంతా చివరకు రోడ్డు పక్కన వడలు, బజ్జీలు అమ్ముకునే వాళ్ల సైతం డిజిటల్ రూపంలో డబ్బులు తీసుకుంటున్న నేపథ్యంలో మద్యం షాపుల్లో నగదు లావాదేవీలు మాత్రమే చేయడం భారీ స్థాయిలో అవినీతి జరిగిందనడానికి నిదర్శనమని పేర్కొన్నారు. సోమవారం పుత్తూరులో విలేకరులతో ఆయన మాట్లాడుతూ నాసిరకం మద్యం తాగిన వారిలో దాదాపు 35 లక్షల మంది అనారోగ్యం పాలయ్యారని, అందులో 30 వేల మంది ప్రాణాలు కోల్పోయి ఆ కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. నాసిరకం మద్యంతో పాటు గంజాయి, డ్రగ్స్ బారిన పడిన యువత నిర్వీర్యం అయిపోతున్నారన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో లక్షల సంఖ్యలో బెల్ట్ షాపులు వెలిసాయన్నారు. నాసిరకం మద్యం వ్యాపారం వల్ల జగన్‌తో పాటు వైసిపి నాయకులు కోట్లు వెనకేసుకున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మద్య నిషేధం చేసిన తర్వాతే సిఎం జగన్ ప్రజలను ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు.

### క్యూలైన్లను పరిశీలించిన సిఐ: వివరించిన అధికారులు



శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వ రాలయంలో వచ్చేనెల 3నుంచి శివయ్య పండగను భారీ ఎత్తున్న ప్రారంభం కానుంది.ఈ నేపథ్యంలో ఆలయాధికారులు ముఖ్యంగా ఇంజనీరింగ్‌ఫ్ అధికా రులు చక చకా పనులునిర్వహిస్తున్నారు. శివరాత్రి అంటే 90శాతం పనులు ఇంజనీరింగ్ శాఖదే. శ్రీకాళహ స్తీశ్వరాలయంలో శాశ్వత నిర్మాణాలు,ఏర్పాట్లు లేనందు వల్ల తాత్కాలిక ఏర్పాట్ల మీదనే ఆధారపడి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇంజనీరింగ్ అధికారులకు రెండు నెలల పాటు కంటిమీద రెప్ప వాల్చే పరిస్థితి ఉండదు. ముఖ్యంగా మహాశివరాత్రి పర్వదినాన లక్షలాది మంది భక్తులు స్వామి అమ్మవార్ల దర్శనానికి వస్తారు.ఈ ఏడాది జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో క్యూలైన్లను ఇంజనీరింగ్ అధికారులు ఏర్పాటు చేసారు. వీటి పని తీరు అలాగే భక్తులు ఎవరెవరు ఎలా వస్తారు? ఎలా వెళతారనే అంశాలను కొత్తగా వచ్చిన అర్బన్ సిఐ నరసింహారావు ఇంజనీరింగ్‌అధికారులతో కలసి పరిశీలించారు. ఆయనకు ఆలయ ఇంజనీరింగ్ కు చెందిన కిషోర్,హరియాదవ్, సూపరింటెంటెండెంట్ నాగభూషణం యాదవ్‌లు వివరించారు.

### రైతులు రీసర్వేకి సహకరించండి : తహసిల్దార్



ఏర్పేడు,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త: భూములకు సంబంధించిన రీసర్వే పనులు మండలంలోని ఎని మిది గ్రామాల్లో ముమ్మరంగా సాగుతున్నాయని, రైతులు రీసర్వే సిబ్బందికి సహకరించాలని తహ సిల్దార్ ఉదయ్ భాస్కర్ రాజు పేర్కొన్నారు. సోమ వారం మండల కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిపి గీతా అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ముసలిపేడు ఎంపిటీసి తుపాకుల రవణమ్మ (49) అనారోగ్య కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. ఈ సందర్భంగా ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని సమావేశానికి ముందు మౌనం పాటించారు. సమావేశం కోరం లేకుండానే సమావేశం నిర్వహించడం పట్ల కొందరు సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సర్పంచిల సంఘం అధ్యక్షులు శివయ్య ఉపాధి హామీ పనుల కల్పించాలని కోరారు. ఆమందూరు ఎంపీటీసి జమళ్ళ శ్రీనివాసులు మాట్లాడుతూ కొంత మంది ప్రైవేట్ రియల్ ఎస్టేట్ వ్యాపారులు డికెటి భూముల్లో కూడా అడ్డు అదుపు లేకుండా వెంచర్లు వేసి దోచేసుకుంటున్నా పట్టించుకునే నాథుడు లేరన్నారు. సంబంధిత అధికారులకు రాత మూలకంగా ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఎండీ పుత్తూరు సర్పంచి భర్త ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి జనార్ధన్‌రెడ్డి, ఎంపిడిఓ గిడ్డయ్య, ఎంపిటీసిలు, సర్పచిలు, అన్నిశాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

### ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా...వాసుదేవరావు నియామకం



కేవీబీ పురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్ పీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కేవీబీ పురం మండలం కాళంగి గ్రామానికి చెందిన సూరిపాక వాసుదేవరావు మాదిగని నియమించినట్లు ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ప్రకటించారు. వాసుదేవరావు మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో నాకు అవకాశం కల్పించిన అభినందన అంబేద్కర్ మందకృష్ణ మాదిగ, ఉద్యమంలోకి ఆహ్వానించి నాలాంటి నూతన నాయకత్వాన్ని ప్రోత్సహిస్తున్న ఎంఎస్‌పీ జాతీయ నాయకులు నరేంద్రబాబు, ఎంఆర్‌పీఎస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు మాదిగ, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రపోగు సురేష్ మాదిగ, ఎంఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు వై.కె.విశ్వనాథ్ మాదిగలకు కృతజ్ఞతలు తెలిపారు. వాసుదేవరావు నియామకం పట్ల ఎంఆర్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిపట్టు రాఘవయ్య, జిల్లా నాయకులు మనోహర్, సాయి, గౌరి, భాస్కర్, ఐతం సుధాకర్, గిరిబాబు, లోకేష్, వెంకట కృష్ణయ్య, చిన్న రాఘవయ్య, దొరబాబు, నరేష్, మురళి, జనార్ధన్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

### దొంగ, స్మగ్లర్‌ను అభ్యర్థిగా ప్రకటిస్తే ఓటు వేయాలా..?



నగరి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: టీడీపీ అధిష్టానం నగరి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా గాలి భానుప్రకాష్‌ను ప్రకటించడంపై స్థానిక టీడీపీనాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ 1వ వార్డులో టీడీపీ సీనియర్ నాయకుడు, రామానుజం చలపతి, మాజీ కౌన్సిలర్ లత స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలసి అధిష్టానం వైఖరిని వ్యతిరేకిస్తూ గ్రామదేవత సామాలమ్మ ఆలయ ఆవరణలో చంద్రబాబు, లోకేష్ ఫోటోలతో పాటు ఇసుక, గ్రావెల్, బియ్యం, గంజాయిని తలపించేలా ఆకులు, ఎర్రచందనం కట్టలు పట్టుకని వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. గంజాయి స్మగ్లర్లు, గ్రావెల్ దొంగలు, బియ్యం, స్మగ్లర్లు, లిక్కర్ స్మగ్లరు, కంకర దొంగలు, చందనం స్మగ్లర్లు అభ్యర్థులుగా మాకొద్దం టూ భారీ ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టీడీపీసీనియర్ నేత రామానుజం చలపతి మాట్లాడుతూ నగరిలో టీడీపీ కోసం కష్టపడిన వారికి విలువ లేదన్నారు. వార్డు మాజీ కౌన్సిలర్ లత మాట్లాడుతూ పార్టీ కోసం శ్రమించిన బీసీ కులానికి చెందిన తెలుగు మహిళ తనను పలు విధాలుగా బాధపెట్టి అవమానించిన వ్యక్తికి ఓటు ఎలా వేయాలని ప్రశ్నించారు. బీసీలకు టీడీపీలో విలువ లేదన్నారు. కార్యక్రమంలో తెలుగు మహిళలు అలిమేలు, రాధ, ఉమా, హేమ, కన్నెమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కుప్పంలో సిఎం జగన్‌ది కామెడీ షో... ఎన్నికల స్టంట్

**-ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ - అభివృద్ధి గురించి మీచెవుల్లో రక్తం వచ్చేలా చెబుతాం.. సిఎం మాటలు వింటే పిల్లలు అబద్ధాలే నేర్చుకుంటారు !!**

**- రెస్కోలో 200కోట్ల అవినీతిపై హైకోర్టుకు వెళ్తాం.. అధికార నేతలు గ్రానైట్‌లో 500కోట్లు కొల్లగొట్టారు !!**



కుప్పం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : హంద్రీ-నీవా కాలువల ద్వారా కృష్ణా జలాల ప్రారంభం పేరిట సిఎం జగన్‌రెడ్డి కుప్పంలో కామెడీ షో,ఎన్నికల స్టంట్ చేశారని ఆయన నటనకు ఆస్కార్ అవార్డు ఇవ్వాలని ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, చంద్రబాబు కార్యదర్శి మనోహర్‌తో కలసి మాట్లాడారు. కుప్పానికి చంద్రబాబు ఏం చేయలేదని సిఎం చెప్పడం తగదని కుప్పంలో బాబు చేసిన అభివృద్ధి గురించి తాము మీ చెవుల్లో రక్_ం వచ్చేలా చెబుతామన్నారు. సిఎం మాటలు వింటే పిల్లలు కూడా అబద్ధాలు మాట్లాడడం నేర్చుకుంటారన్నారు. కుప్పం రెస్కోలో 150 మందికి ఉద్యోగాలు అమ్ముకున్నారని అక్కడ 200కోట్ల దాకా అవినీతి జరిగిందని దీనిపై హైకోర్టును ఆశ్రయిస్తామన్నారు. ఇంతవరకు రెస్కో లైసెన్సు రెన్యువల్ కాలేదని పేర్కొన్నారు. అధికారంలో రాగానే రెస్కోపై సిబిఐసిడి విచారణ చేయిస్తామన్నారు. కుప్పంలో అధికార పార్టీ నేతలు గ్రానైట్‌లో 500 కోట్లు కొల్లగొట్టారన్నారు. అసలు మంత్రి పెద్దిరెడ్డికి కుప్పంలో ఏం పని అని ప్రశ్నించారు. కుప్పంలో బిసిలపై ప్రేమ ఒలకబోసే అధికార నేతలు కేసులు పెట్టిన 700మందిలో 80శాతం మంది బిసిలు ఉన్నారని మరిచారా అని ప్రశ్నించారు. కుప్పంలో రౌడీషీట్లు తెరవడం జరుగుతోందన్నారు. సిఎం జగన్‌కు ఈసారి ఎన్నికల్లో సున్నా సీట్లు రావడం ఖాయమన్నారు. కుప్పంలో ప్రతి గ్రామంలో తిరిగి ఎవరు ఏం చేశారో అడిగితే ప్రజలే చెబుతారన్నారు. కుప్పంలో ఈసారి చంద్రబాబుకు లక్ష ఓట్ల మెజార్టీ తేవడం తథ్యమన్నారు. కుప్పంలో చంద్రబాబును కదిలించే సత్తా ఎవరికీ లేదన్నారు. సమావేశంలో నేతలు రాజ్‌కుమార్, డా॥ వెంకటేష్, రామచంద్ర, జాకీర్, మోహన్, వల్లెప్ప పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి ఘన స్వాగతం, వీడ్కోలు



రేణిగుంట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి రేణిగుంట విమానాశ్రయంలో సోమవారం అపూర్వ స్వాగతం లభించింది. చిత్తూరు జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొనడా నికి ప్రత్యేక విమానంలో రేణిగుంట చేరుకున్నారు. ఆయనతో పాటు రాష్ట్ర జల వనరులశాఖ అంబటి రాంబాబు వచ్చారు. ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర విద్యుత్, అటవీ,భూగర్భ గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అనంతపురం కలెక్టర్ గౌతమి, తిరుపతి జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి ఎస్పిమలిక గర్గ్, తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్, శ్రీ పద్మావతిమహిళా విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ భారతి, రిజిస్ట్రార్ రజని, తిరుపతి పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి, ఎమ్మెల్సీ కల్యాణ చక్రవర్తి, చంద్రగిరి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ భూమనఅభియనరెడ్డి, రాష్ట్రకమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు సమన్వ య కర్త నేదురుపల్లి రాంకుమార్, రేణిగుంట డీఎస్పీ భవ్యకిషోర్, తదితరులు ఉన్నారు. పర్యటన ముగించుకుని రేణిగుంట చేరుకున్న ఆయన ప్రత్యేక విమా నంలో రాష్ట్ర విద్యుత్ అటవీ భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి, జల వనరుల శాఖమంత్రి అంబటి రాంబాబుతో కలసి గన్నవరం బయలుదేరి వెళ్లారు. ఆయనకు వీడ్కోలు పలికిన వారిలో ఉదయం స్వాగతం పలికిన వారితో కలసి టి.టి.డి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, శ్రీకాళహస్తి దేవస్థానం ఛైర్మన్ అంజూరుశ్రీనివాస్, శ్రీకాళహస్తి దేవస్థానం ఈవో నాగేశ్వరరావు, శ్రీకాళహస్తి ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# కృష్ణా జలాలు ప్రారంభించిన సిఎం జగన్



రామకుప్పం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : కుప్పం ప్రాంతరైతులకు, ప్రజలకు సాగు,తాగునీరు అందించేందుకు అనంతవెంకటరెడ్డి హెచ్ఎన్ఎస్ఎస్ కాలువల ద్వారా కృష్ణాజలాలను సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లాంఛన ంగా ప్రారంభించారు. రాజుపేట సమీపంలో కృష్ణాజలాలకు పూజలుచేశారు. ఈసందర్భంగా బటన్ నొక్కి కాలువ ద్వారా నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంను తిలకించేందుకు కాలువ చుట్టూ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సిఎం జగన్ వారందరికీ అభివాదం చేశారు. అనంతరం అక్కడే ఏర్పాటుచేసిన ఫోటో గ్యాలరీని తిలకించారు. ఇరిగేషన్ అధికారులు మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలోని 110 మైనర్ ఇరిగేషన్ చెరువులద్వారా 6,300 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు,కుప్పం,పలమనేరు నియోజకవర్గాల్లో 4.02 లక్షల జనాభాకు త్రాగునీరు అందిస్తూ హంద్రీ-నీవా సుజల స్రవంతి పథకంద్వారా 560.29 కోట్ల వ్యయంతో కుప్పం బ్రాంచ్ కెనాల్‌పనులు చేపట్టినట్లు వివరించారు. కార్యక్రమాల్లో జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, అటవీ,గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, డిప్యూటీ సిఎం నారాయణస్వామి, ఎంపిలు రెడ్డెప్ప, మిథున్‌రెడ్డి, ఎమ్మెల్సీ భరత్, జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైల్వేల అభివృద్ధికి మోదీ కృతనిశ్చయం

**-తిరుపతిలో అండర్‌పాస్ జాతికి అంకితం**



తిరుపతిలో ఎస్వీవ్యవసాయ వర్సిటీ సమీపంలో రైల్వే అండర్‌పాస్ ప్రారంభోత్సవంలో బిజెపి నేతలు మునిసుబ్రమణ్యం, భానుప్రకాష్‌రెడ్డి తదితరులు. ప్రభాతవార్త-తిరుపతి

## హత్య కేసులో ముద్దాయిలు అరెస్టు - రిమాండ్‌కు తరలింపు



రేణిగుంట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: రేణిగుంట-శ్రీకాళహస్తి హైవే పక్కన డాబా వద్ద గత బుధవారం జరిగిన హత్య కేసులో ఆరుగురు ముద్దాయిలను అర్బన్ పోలీసులు సోమవారం అదుపు లోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. అర్బన్ సీఐ మల్లికార్జున్ కథనం మేరకు.. మహారాష్ట్రంకు చెందిన 9 మంది శ్రీవారి దర్శనానికి వచ్చారు. శ్రీకాళహస్తి వెళ్లి తిరుగు ప్రయాణంలో మార్గమధ్యంలోని ఓ డాబా వద్ద తిరుపతికి చెందిన కొంత మంది యువకులు బలోరా వాహనంలో వేగంగా వారి ముందు ఆపారు. వాహనం వేగానికి దుమ్ము ఎగిరి వారిపై పడడంతో మాట మాట పెరిగి దాడికి దారి తీసింది. క్రమంలో మహారాష్ట్రంకు చెందిన శ్రీవారి భక్తులకు గాయాలయ్యాయి. వీరిలో పుసంత్ జగదీష్, కులదీప్, అమర్‌దీప్‌లు తీవ్రంగా గాయపడ్డారు. యువకులు కులదీప్‌ను బలవంతంగా వాహనంలో ఎక్కించుకుని వెళ్లారు. అతను ఎలాగో తప్పించు కున్నాడు. గాయపడిన భక్తుల్లో పుసంత్ జగదీష్ పద్మావతిసూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలోచికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. రేణిగుంట పోలీసులు కేసు నమోదు చేసి తిరుపతికి చెందినముద్దాయిలైన చిత్తూరు హర్షవర్ధన్(హర్ష), మాధవాలి సాయికుమార్ (సాయి), పర్వతం దినేష్‌రాజు(దినేష్), సేమన బోయిన చంద్రశేఖర్(చిరు), లింగం గుంట పవన్, బత్తరవల్లి తిరుపాల్‌లను తిరుపతి ఎస్పీ మల్లికగర్గ్ ఆదేశాల మేరకు డీఎస్పీ భవ్యకిషోర్ పర్యవేక్షణలో తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. బొలారో వాహనాన్నిస్వాధీనం చేసుకున్నారు. ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు.

## బిజెపి హయాంలో రైల్వేల అభివృద్ధి




పుత్తూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : అమృత భారత్ స్టేషన్ పథకం కింద దేశ వ్యాప్తంగా సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడి 554 రైల్వే స్టేషన్లలో అభివృద్ధి పనులను వర్చువల్‌గా ప్రారంభించారు. ఇందులో భాగంగా పుత్తూరు మునిసిపాలిటీలోని ఈసలాపురం గ్రామం వద్ద రైల్వే సబ్‌వేను అధికారులు ప్రారంభించారు. బిజెపి నాయకులు మాట్లాడుతూ మోడి నేతృత్వంలో రైల్వే శాఖ పురోగమిస్తోంద న్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పార్టీ చిత్తూరు జిల్లా ఓబిసి కార్యదర్శి శంకర్, పుత్తూరు మండల ఉపాధ్యక్షుడు మధు, ప్రధాన కార్యదర్శి మునస్వామి, సీనియర్ నాయకుడు శేఖర్ తదితర రైల్వే శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సిఎం జగన్మోహన్ రెడ్డికి ఘన స్వాగతం



రామకుప్పం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం రామకుప్పం, శాంతిపురం మండలాల పర్యటన సందర్భంగా సోమవారం ఉదయం 11గంటలకు రామకుప్పం మండలం రాజుపేటవద్ద ఏర్పాటుచేసిన హెలి పాడ్‌కు చేరుకున్నారు. సిఎం జగన్‌కు డిప్యూటీ సిఎం కె.నారాయణస్వామి, అటవీ, విద్యుత్ పర్యావరణ, శాస్త్రసాంకేతిక భూగర్భగనుల శాఖమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,జలవనరుల శాఖమంత్రి అంబటి రాంబాబు, రాజంపేట,చిత్తూరు ఎంపిలు మిథున్ రెడ్డి,ఎన్,రెడ్డెప్ప,ఎమ్మెల్సీలు భరత్,డా॥ సిపాయి సుబ్రమణ్యం, జలవనురుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్, కుమార్,జిల్లా కలెక్టర్ ఎస్,షన్మోహన్,ఎస్పీ జాషువా,రెస్కోఛైర్మన్ సెంధిల్‌కుమార్, మున్సిపల్ ఛైర్మన్ డా॥సుధీర్, ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, స్థానిక నేతలు ఘనస్వాగతం పలికారు.

## రావణాసుర వాహనం బహూకరణ



శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉత్సవాలకు వాడే రావణాసుర వాహనాన్ని సోమవారం ఆలయానికి బహూకరించారు. సోమవారం హైదరాబాదుకు చెందిన జ్యోతి, ఊరందూరుకు చెందిన ధర్మయ్యలు కొత్తగా తయారు చేసిన రావణాసుర వాహనాన్ని దేవస్థానం అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ద్వారా ఆలయానికి అందించారు. వారికి స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు,శేష వస్త్రాలను అందించారు.ఈ ఏడాది మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో రావణాసుర వాహనాన్ని ఉపయోగించనున్నారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులు వర్క్ ఇన్స్పెక్టర్ సూర్యప్రతాప్,స్థపతి కుమార్, పసుపులేటి కామేశ్వరరావు, పరిచారకులు చందుశర్మ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకు గణనాథుని ప్రసాదాలు అందజేత



కాణిపాకం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: జిల్లా పర్యటను విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి సత్య ప్రమా ణాల నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి ప్రసాదాలను ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశులు సోమవారం అందజేశారు. జిల్లాపర్యట నకు వచ్చిన సీఎంను కాణిపాకం ఆలయ ఛైర్మన్, ఈఓలు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాన్ని అంద జేశారు. అలాగే స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. కుప్పం బ్రాంచ్ కెనాల్ ప్రారంభం సందర్భంగా రాజుపేట వద్ద కాణిపాకం అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం సీఎం జగన్ కృష్ణాజలాలను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

## మై ఫస్ట్ ఓటు ఫర్ డెవలప్, విజనరి సిబీఎన్‌లో యువతకు తొలి ఓటు

**టిడిపి రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి రవినాయుడు పిలుపు**



వరదయ్యపాలెం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త వరదయ్యపాలెంలో మై ఫస్ట్ ఓటు ఫర్ డెవలప్ అండ్ విజనరి సిబిఎన్ కార్యక్రమంలో తొలి ఓటర్లు యువతకు రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి రవినాయుడు పిలుపు నిచ్చారు. ఆయన మాట్లాడుతూ మీ అమూల్యమైన తొలి ఓటును అభివృద్ధి చేసే సమర్థత గల విజనరీ చంద్ర బాబుకి వేస్తారో లేక అవినీతి అక్రమాలు అరాచకాలతో దోపిడి పాలన చేస్తూ పాలన చేతగాక తెలియక అప్పుల పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన అసమర్థుడు చేతగాని దద్దమ్మకు వేస్తారో ఆలోచించి ఓటు వేయాలని తొలి ఓటర్లు అయిన యువతకు రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి రవి నాయుడు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంటు తెలుగుయువత అధ్యక్షుడు కృష్ణయాదవ్ మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో ఎన్నో పరిశ్రమలు యువతకు ఉద్యోగాలు కల్పిస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తే తుగ్లక్ పాలనతో పరిశ్రమలను తరిమేస్తే.. హామీలను తుంగలో తొక్కి అన్ని వర్గాలని మోసం చేశారన్నారు. తిరుపతి పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు హేమంత్, సత్యవేడు కాన్స్టెన్సీ యువత అధ్యక్షుడు లక్ష్మీపతి రాజు, తిరుపతి పార్లమెంటు యూత్ అధికార ప్రతినిధి నూతలపాటి హరిప్రసాద్, యూనిట్ ఇంచార్జ్ కుమార్, వరదయ్యపాలెం మండల యూత్ సెక్రటరీ ఎన్టీఆర్ వెంకయ్య, నెలవాయి ఎంపిటిసి మనోహన్ నాయుడు, తలారిపట్టు ఎంపిటిసి చలపతి పాల్గొన్నారు.

## శివయ్య సేవలో రామకృష్ణమఠం పీఠాధిపతులు



శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో సోమవారం తిరుపతి శ్రీరామకృష్ణ మఠం పీఠాధిపతులు దర్శించుకున్నారు. రామకృష్ణమఠం పీఠాధిపతులు అమృతా నందస్వామి, అనంత రూపానంద స్వామి, బర్గేశానంద స్వామీజీల సారథ్యంలో వారి శిష్యబృందం వచ్చారు. వారికి దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి స్వామి అమ్మవార్ల సన్నిధిలో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. దక్షిణామూర్తి వద్ద వారికి వేదపండితులచే ఆశీర్వచనాలు అందించారు. స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు. స్వామీజిలతో పాటు మఠం వేదపండితులు పాల్గొన్నారు.

## రైల్ అండర్ పాస్ వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా ప్రధాని ప్రారంభోత్సవం



చిల్లకూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : గూడూరు మండలంలోని చిల్లకూరులో అమృత భారత్‌లో భాగంగా రోడ్లపై వంతనలు, అండర్ పాస్‌ల పునరా అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా ప్రారంభించారు. దేశం మొత్తం మీద 1500 చోట్ల అండర్ పాస్ వంతెనల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రధాని వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా ప్రారంభించారు. అదే విధంగా దేశం మొత్తంలో 554 నూతన రైల్వే స్టేషన్‌లు కూడా ప్రారంభించడం జరిగింది. అనంతరం జగతికి అంకితం చేస్తున్నామని ప్రధానమంత్రి మోడీ తెలిపారు. ఓడూరు గ్రామ పంచాయితీలలో రైల్వే స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైల్వే అధికారులు గూడూరుకు చెందిన సాంస్కృతిక కార్యక్రమాలు పాఠశాల విద్యార్థులు అలరించారు. అనంతరం వారికి బహుమతి ప్రధానం చేసారు. కార్యక్రమాల అనంతరం ఎల్ఈడి స్క్రీన్ పైన నరేంద్ర మోడీ ప్రత్యక్ష ప్రసారాన్ని విద్యార్థులు వీక్షించారు. ముందుగా గ్రామంలో రైల్వే అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేసి ఉన్నారని అది పూర్తిగా గుంటలమయం కావడం జరిగిందని వర్షాకాలంలో రైతులు పొలాల్లోకి వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉందని ప్రత్యేక రైల్వే గేటు ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులకు సర్పంచ్ ద్వారా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంజిత్ కుమార్, ఓడూరు గ్రామ సర్పంచ్ నాగిశెట్టి శారద, రైల్వే సర్కిల్ ఇన్స్పెక్టర్ భుజంగన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్విమ్స్ 31వ వార్షిక దినోత్సవ వేడుకలు

తిరుపతి హెల్త్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : స్విమ్స్ 31వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా స్విమ్స్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో సోమవారం మహతి ఆడిటోయం నందు స్విమ్స్ 31వ వార్షిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు తెలియజేశారు. టిటిడి దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ భూమన కరునాకర్ రెడ్డి, తిరుపతి ఎంపి డా. ఎం. గురుమూర్తి, తిరుపతి మేయర్ డా. శిరీష, స్విమ్స్ సంచాలకులు, ఉపకలపతి డా. ఆర్‌వి కుమార్, డీన్ డాక్టర్ అల్లాడి మోహన్, రిజిస్ట్రార్ డాక్టర్ అపర్ణ ఆర్ బిట్లా, మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ సంయుక్తంగా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమకే తలమానికంగా లక్షలాది మంది ప్రాణాలను కాపాడుతూ మెరుగైన వైద్యం అందిస్తున్న స్విమ్స్ 31వ వార్షిక దినోత్సవం సందర్భంగా వైద్యులకు, అధ్యాపకులకు, విద్యార్థిని, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసారు. అద్భుతమైన వైద్యులు ఇక్కడ వున్నారని అయితే వారికి సాంకేతిక సహకారం లేకుంటే ఫలితం వుండదని అందుకే తాను టిటిడి ఛైర్మన్ అయిన తరువాత రూ. 500 కోట్లును స్విమ్స్ అభివృద్ధికి మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతరం స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్‌వికుమార్ మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలలో స్విమ్స్ ఎంతో పురోగతి సాధించిందని, ముఖ్యంగా టిటిడి ఆధీనంలోకి వెళ్ళిన తరువాత అనుహ్యామైన అభివృద్ధిని సాధించిందన్నారు.

**అమ్మానాన్న తిట్టారని**

## అలిగి తిరుమలకు చేరిన నల్గొండ విద్యార్థులు

**-సురక్షితంగా అప్పగించిన పోలీసులు**



తిరుమల,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి: పరీక్షల్లో మార్కులు తక్కువ రావడంతో తల్లిదండ్రులు మందలించారనే అలిగి నల్గొండ విద్యార్థులు తిరుమలకు చేరారు. ఇక్కడ ఏఎంసి సెంటర్‌లో ఉన్నసమయంలో తిరుమల 2టౌన్ సిఐ ఎ.సత్యనారాయణ సిబ్బందితో గస్తీలో గమనించారు. వారిని పిలిచి విచారణ చేయడంతో అలిగి వచ్చామని తెలిపారు. దీంతో వెంటనే పిల్లలు నారాయణ, మణిని వెంటబెట్టుకుని స్టేషన్‌కు తీసుకెళ్ళారు. సోమవారం మధ్యాహ్నం తిరుమలకు చేరుకున్న తండ్రి శ్రీకాంత్, వెంకటేశ్‌లకు పిల్లలను అప్పగించారు. పిల్లలను తండ్రికి అప్పగించడంతో పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. చిన్నవయసులో బాగా చదువుకుని ఉన్నతస్థాయికి చేరాలని, తల్లిదండ్రుల మాట విని బుద్ధిగా ఉండాలని సిఐ సత్యనారాయణ హితవు చేశారు.

## యువత క్రీడల్లో రాణించాలి

**నగరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్**



నగరి రూరల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :యువత క్రీడల్లో రాణించాలని నగరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భానుప్రకాష్ పేర్కొన్నారు. సోమవారం నగరి రూరల్ మండలం మేళపట్టు అంబేద్కర్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడల్లో కూడా ఆశక్తి చూపాలని అన్నారు. క్రీడలు మానసికంగానూ, శారీరకంగా దృఢత్వానిస్తుందని అన్నారు. అనంతరం విజేతలైన యువతకు బహుమతులు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ క్లబ్ సభ్యులు ,క్రీడాకారులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించాలి : డిఆర్ఓ

తిరుపతి కార్పొరేషన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను అత్యంత ప్రాధాన్యతతో సకాలంలో అర్ధవంతంగా పరిష్కారం చూపాలని డిఆర్ఓ పెంచల్ కిషోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన స్పందన గ్రీవెన్స్‌లో డిఆర్ఓ పెంచల్ కిషోర్ పాటు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కోదండరామిరెడ్డి, చంద్రశేఖర్, దేవేంద్ర రెడ్డి, మురళి కలిసి వివిధ ప్రాంతా నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. మొత్తం 151 వినతులు రావడం జరిగిందని జిల్లా అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరైన వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులను డిఆర్ఓ ఆదేశించారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి**



తిరుపతి కార్పొరేషన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : తిరుపతిలో సమస్యల పరిష్కారానికి ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను, అర్జీలను స్వీకరించిన తిరుపతి నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి, అధికారులతో మాట్లాడి కృషి చేస్తామన్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్, అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమంలో అదనపు కమిషనర్, సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక అర్జీలను స్వీకరించారు. సోమవారం జరిగిన డయల్ యువర్ కమిషనర్‌కు 4, స్పందనకు 24, సమస్యలపై ఫిర్యాదులు రాగా, పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఎయిర్ బైపాస్ రోడ్డులో రోబొటిక్ హోటల్ వద్ద రోడ్డును ఆక్రమించారని, ఎన్జిఓ కాలనీలో నివాస గృహాన్ని కమర్షియల్‌గా మార్చేసారని దీని వలన లైటింగ్, సౌండ్ పొల్యూషన్, పార్కింగ్ సమస్య అని, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ఎదురుగా వున్న ముస్లింల శ్మశానంలో ఒక షెడ్డును నిర్మించాలని, కాలువలు శుభ్రం చేయాలని ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి సేతుమాధవ్, మున్సిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర రెడ్డి, ప్లానింగ్ అధికార్లు శ్రీనివాసులు రెడ్డి, బాలసుబ్రమణ్యం, డిఈలు విజయకుమార్ రెడ్డి, సంజీవ్ కుమార్, మహేష్, సుబ్బరాయుడు, మేనేజర్ చిట్టిబాబు, సూపరింటెండెంట్లు పి. రవి, గాలి సుధాకర్, శానిరటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో రైల్వేకు మహర్దశ

**- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాకాట**



సూళ్లూరుపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: ప్రధానిగా నరేంద్రమోడీ బాధ్యతలు చేపట్టాక పదేళ్లలో రైల్వేకు మహర్దశ పట్టిందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎంఎల్‌సీ వాకాటినారాయణరెడ్డి అన్నారు. సోమవారం అమృత్‌భారత్ స్టేషన్ యోజన పథకం కింద పునర్నిర్మాణం చేపట్టిన సూళ్లూరుపేట రైల్వే స్టేషన్‌ను ప్రధానివర్చువల్‌గాప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నారాయణరెడ్డి మాట్లాడుతూ దేశం మొత్తంమీద రూ.42వేల కోట్లతో 554 రైల్వేస్టేషన్లను ఆధునీకరణ చేయడం, 1500 రైల్వే ఓవర్‌బ్రిడ్జిలు, అండర్‌పాస్‌బ్రిడ్జిలునిర్మిస్తున్నారన్నారు. ఇందులోభాగంగావెయిటింగ్ రూములు, అధునాతన ఫర్నిచర్, ప్లాట్‌ఫాం, గార్డెన్స్, ప్రయాణికుల సౌకర్యార్థం లిఫ్ట్‌లు అభివృద్ధి చేసి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తా రన్నారు. సూళ్లూరుపేట రైల్వేస్టేషన్ అభివృద్ధిలో భాగంగా తూర్పువైపుమరో ఆర్చి, అదనపు టికెట్ కౌంటర్ ఏర్పాటు చేయాలని ఆయన రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన శ్రీహరికోటకు సూళ్లూరుపేట గేట్‌వేలాగా ఉందని, దీన్నిదృష్టిలో ఉంచుకొని రైల్వేసౌకర్యాలను మరింతగా మెరుగు పరచాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా రూ.13 కోట్లతో పునర్నిర్మాణం జరిగిన సూళ్లూరుపేట రైల్వేస్టేషన్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, ఆరణి విజయభాస్కర్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి,పట్టణ వైసీపీ అధ్యక్షులు కళత్తూరు శేఖర్‌రెడ్డి, సీనియర్ డిఇఎన్ గణేష్, కృష్ణమోహన్,డిఎస్‌టిఇ మురళీకృష్ణ,నోడల్‌ఆఫీసర్ అస్లామ్ పాల్గొన్నారు.